మన
ప్రశ్నించడం కోసం...?
RNI NO. TELTEL/2023/90455
# ప్రజా ప్రతినిధి
ప్రజా ప్రతినిధి NEWS టి.వి
తెలుగు దినపత్రిక
ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపటి : 3 సంచిక :292 ఆదివారం ఆగష్టు 16 2026, పేజీలు - 4 వేల : 2/-
epaper.manaprajaprathinidhi.com
PUBLISHED FROM: TELANGANA / ANDHRAPRADESH



## ఎర్రకోటపై మార్మోగిన వందేమాతరం

+స్వాతంత్య్ర వేడుకల్లో చారిత్రక ఘట్టం
+తొలిసారి పూర్తి గీతం ఆలాపన
+జాతీయ గేయానికి పెరిగిన గౌరవం
+ప్రత్యేక ఆకర్షణగా పూలవర్షం

న్యూఢిల్లీ, ఆగస్టు 15 (మనప్రజాప్రతినిధి): భారత 80వ స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల్లో చరిత్రలో నిలిచిపోయే అపూర్వ ఘట్టం ఆవిష్కృతమైంది. దేశ చరిత్రలో తొలిసారిగా ఢిల్లీలోని ఎర్రకోటలో జరిగిన అధికారిక స్వాతంత్య్ర వేడుకల్లో జాతీయ గేయం 'వందేమాతరం' పూర్తి గీతాన్ని ఆలపించారు. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో జరిగిన ఈ వేడుకల్లో ఆర్మీ బ్యాండ్ వందేమాతరం గీతాన్ని వినిపించగా, అనంతరం జాతీయ గీతం 'జనగణమన' ఆలపించారు. జాతీయ గేయానికి 150 ఏళ్లు పూర్తైన ఏడాదిలో ఈ ఘట్టం చోటుచేసుకోవడం విశేష 2

## మహిళాసాధికారతకు కొత్త ఊతం



○నీలగిరి మహిళా శక్తి పెట్రోల్ పంపు ప్రారంభం
○మహిళా మార్ట్‌కు శంకుస్థాపన
○ఉపాధి అవకాశాల విస్తరణపై దృష్టి
○స్వావలంబన దిశగా ప్రభుత్వ అడుగులు 2

## తెలంగాణ పునర్నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యం



○గోల్కొండలో జాతీయ పతాకావిష్కరణ
○ప్రజా పాలన విజయాలను వివరించిన ముఖ్యమంత్రి
○సంక్షేమం అభివృద్ధితో ముందుకు తెలంగాణ
○భవిష్యత్ లక్ష్యాలపై స్పష్టమైన దిశ 2

## దేశ అభివృద్ధిపై కేటీఆర్ విమర్శలు




□స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న నేతలు
□గ్రామీణ సమస్యలను ప్రస్తావించిన కేటీఆర్
□తెలంగాణ పాలనపై ప్రశంసలు
□పార్టీ బలోపేతంపై కార్యకర్తలకు పిలుపు

హైదరాబాద్, ఆగస్టు 15 (మనప్రజాప్రతినిధి): స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా తెలంగాణ భవన్‌లో జాతీయ జెండాను ఎగురవేసిన అనంతరం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా దేశ ప్రజలందరికీ 80వ స్వాతంత్య్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ దేశ అభివృద్ధి, తెలంగాణ రాజకీయ పరిస్థితులు, బీఆర్ఎస్ భవిష్యత్ కార్యాచరణపై తన అభిప్రాయాలను వెల్లడించారు. స్వాతంత్య్రం సాధించి ఎనిమిది దశాబ్దాలు పూర్తయినా దేశం ఆశించిన స్థాయిలో అభివృద్ధి చెందలేదని కేటీఆర్ వ్యాఖ్యానించారు. ఇప్పటికీ రోడ్లు, విద్యుత్, తాగునీరు, విద్యా సౌకర్యాలు పూర్తిగా అందని గ్రామాలు ఉండటం బాధాకరమన్నారు. సాగునీటి సమస్యలతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని, దేశంలో లభ్యమవుతున్న నీటి వనరులను పూర్తిస్థాయిలో వినియోగించడంలో పాలకులు విఫలమయ్యారని ఆరోపించారు.ప్రపంచ దేశాల అభివృద్ధిని ప్రస్తావిస్తూ చైనా నాలుగు దశాబ్దాల్లో సాధించిన పురోగతిని ఉదాహరణగా చూపారు. భారతదేశానికి చైనా కంటే ఎక్కువ వనరులు ఉన్నప్పటికీ వాటి వినియోగంలో లోపాలు ఉన్నాయని పేర్కొన్నారు. దేశాన్ని బలమైన ఆర్థిక శక్తిగా తీర్చిదిద్దాలంటే సమర్థవంతమైన పరిపాలన అవసరమని



2

## ఆలయంలో బాలికపై లైంగిక దాడి



◆పూజారిపై స్థానికుల ఆగ్రహం
◆రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్న గ్రామస్తులు
◆కేసు నమోదు చేసిన పోలీసులు
◆అన్ని కోణాల్లో దర్యాప్తు ప్రారంభం 2

## అమరావతిలో తొలిసారి స్వాతంత్య్ర వేడుకలు



○రాయపూడి పరేడ్ మైదానంలో వైభవం
○జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ముఖ్యమంత్రి
○ఆకట్టుకున్న మార్చ్‌పాస్ట్ శకటాలు
○స్వర్ణాంధ్ర లక్ష్యంపై పిలుపు 3

## తిరుమలలో ఘన స్వాతంత్య్ర వేడుకలు



●క్యాంపు కార్యాలయంలో జెండావందనం
●త్రివర్ణ పతాకానికి ఘన వందనం
●గౌరవ వందనం చేసిన భద్రతా సిబ్బంది
●పాల్గొన్న టీటీడీ సభ్యులు అధికారులు

తిరుమల, ఆగస్టు 15 (మనప్రజాప్రతినిధి): 80వ స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలను తిరుమలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీటీడీ ఛైర్మన్ బి.ఆర్. నాయుడు క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించి త్రివర్ణ పతాకానికి వందనం చేశారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపిస్తూ దేశభక్తి భావాలను చాటిచెప్పారు. కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యులు, అధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో 3


# ఎర్రకోటపై మార్మోగిన వందేమాతరం

మెదటి పేజీ తరువాయి



ప్రాధాన్యం సంతరించుకుంది. ఎర్రకోట బురుజులపై ప్రధాని నరేంద్ర మోదీ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అనంతరం 1721 ఫీల్డ్ బ్యాటరీ ఆధ్వర్యంలో స్వదేశీ సాంకేతికతతో రూపొందించిన 105 ఎంఎం లైట్ ఫీల్డ్ గన్స్‌తో 21 గన్ సెల్యూట్‌లు నిర్వహించారు. ఆ తర్వాత ఆర్మీ బ్యాండ్ వందేమాతరం గీతాన్ని వాయించింది. స్వాతంత్ర్యం అనంతరం అధికారిక వేడుకల్లో ఎర్రకోటపై వందేమాతరం గీతం పూర్తిస్థాయిలో వినిపించడం ఇదే తొలిసారి కావడం దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. ఈ సందర్భంగా అక్కడున్న ప్రజలు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. వందేమాతరం గీతం ఆలాపన జరుగుతున్న సమయంలో భారత వైమానిక దళానికి చెందిన రెండు ఎంఐ-17 హెలికాప్టర్లు ఎర్రకోటపై పూలవర్షం కురిపించాయి. ఒక హెలికాప్టర్‌పై త్రివర్ణ పతాకం ఉండగా, మరో హెలికాప్టర్‌పై 'వందేమాతరం' అని రాసిన ప్రత్యేక పతాకం ఎగరడం అందరినీ ఆకట్టుకుంది. ఈ దృశ్యం వేడుకలకు మరింత వైభవాన్ని తీసుకువచ్చింది. దేశభక్తి ఉప్పొంగేలా చేసిన ఈ కార్యక్రమం అక్కడి ప్రజలను విశేషంగా ఆకర్షించింది. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడుతూ, "స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఎర్రకోటపై వందేమాతరం గీతాన్ని వినిపించడం ఇదే తొలిసారి" అని పేర్కొన్నారు. దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో వందేమాతరం గీతం పోషించిన పాత్రను గుర్తు చేశారు. స్వదేశీ ఉద్యమం నుంచి స్వాతంత్ర్య పోరాటం వరకు ఈ గీతం కోట్లాది భారతీయుల్లో దేశభక్తిని రగిలించిందని వివరించారు. దేశ ఐక్యత, జాతీయ చైతన్యానికి ఈ గేయం ప్రతీకగా నిలిచిందన్నారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం జాతీయ గేయానికి చట్టపరమైన రక్షణ కల్పించడం కూడా ఈ పరిణామానికి మరింత ప్రాధాన్యం తీసుకొచ్చింది. 'జాతీయ గౌరవ అవమానాల నివారణ (సవరణ) బిల్లు-2026'కు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదం తెలిపిన తర్వాత వందేమాతరానికి ప్రత్యేక చట్టబద్ధ రక్షణ లభించింది. ఈ చట్టం ప్రకారం వందేమాతరం గీతాన్ని ఉద్దేశపూర్వకంగా అడ్డుకోవడం లేదా అవమానించడం శిక్షార్హమైన నేరంగా పరిగణించబడుతుంది. జైలు శిక్ష, జరిమానా లేదా రెండూ విధించే అవకాశం ఉందని అధికారులు స్పష్టం చేశారు. స్వాతంత్ర్య దినోత్సవానికి ముందు రోజు రాష్ట్రపతి జాతినుద్దేశించి చేసిన ప్రసంగానికి ముందు, తర్వాత కూడా వందేమాతరం పూర్తి గీతాన్ని ప్రసారం చేయడం విశేషంగా నిలిచింది. స్వదేశీ ఉద్యమ సమయంలో ఈ గీతం ప్రజల్లో జాతీయ చైతన్యాన్ని పెంపొందించిందని రాష్ట్రపతి గుర్తు చేశారు. కొత్త చట్టం అమలులోకి రావడంతో జాతీయ గేయానికి జాతీయ గీతంతో సమానమైన గౌరవం, రక్షణ లభించినట్లు భావిస్తున్నారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో చోటుచేసుకున్న ఈ చారిత్రక ఘట్టం భారత స్వాతంత్ర్య చరిత్రలో ప్రత్యేక అధ్యాయంగా నిలిచిపోనుంది








# తెలంగాణ పునర్నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యం

మెదటి పేజీ తరువాయి



హైదరాబాద్, ఆగస్టు 15 (మనప్రజాప్రతినిధి): 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గోల్కొండ కోటలో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి రాష్ట్ర ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహనీయులను స్మరించుకుంటూ దేశ ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. గత రెండున్నరేళ్ల ప్రజా పాలనలో తెలంగాణ పునర్నిర్మాణానికి బలమైన పునాదులు వేశామని, భవిష్యత్ తెలంగాణ నిర్మాణాన్ని మరింత వేగంగా ముందుకు తీసుకెళ్తామని పేర్కొన్నారు. ప్రభుత్వ విజయాల్లో ప్రజలు, ఉద్యోగులు, అధికారులు భాగస్వాములని చెబుతూ రాష్ట్ర అభివృద్ధిలో అందరి సహకారం కీలకమన్నారు. గత 32 నెలల కాలంలో ప్రజా ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి, సామాజిక న్యాయం, పెట్టుబడుల ఆకర్షణ వంటి రంగాల్లో గణనీయమైన పురోగతి సాధించిందని ముఖ్యమంత్రి వివరించారు. ఆర్‌బీఐ గణాంకాల ప్రకారం 2025-26లో తెలంగాణ తలసరి ఆదాయం రూ. 4,18,931కు చేరిందని, ఇది దేశ సగటు కంటే దాదాపు 91 శాతం అధికమని వెల్లడించారు. భవిష్యత్ తెలంగాణ అభివృద్ధికి "తెలంగాణ రైజింగ్-2047" అనే బృహత్తర లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, ఆధునిక సాంకేతికత, నైపుణ్యాభివృద్ధికి బలమైన పునాదులు వేసినట్లు పేర్కొన్నారు. రైతు సంక్షేమం ప్రభుత్వ ప్రధాన ప్రాధాన్యమని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందనే నమ్మకంతో వ్యవసాయ రంగానికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నామని చెప్పారు. వరి సాగు విస్తీర్ణం, దిగుబడిలో తెలంగాణ దేశంలోనే అగ్రస్థానంలో నిలిచిందని పేర్కొన్నారు. కృష్ణా, గోదావరి జలాల్లో తెలంగాణకు రావాల్సిన న్యాయమైన వాటాను సాధించేందుకు రాజీపడబోమని స్పష్టం చేశారు. తుమ్మడిహెట్టి నుంచి పాలమూరు వరకు పెండింగ్ సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసి చివరి ఆయకట్టు వరకు నీరు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. సంక్షేమ కార్యక్రమాల అమలులో ప్రభుత్వం మానవీయ దృక్పథంతో ముందుకు సాగుతోందని ముఖ్యమంత్రి తెలిపారు. సన్నబియ్యం పంపిణీ, కొత్త రేషన్ కార్డులు, స్మార్ట్ రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, సామాజిక భద్రతా పింఛన్లు వంటి కార్యక్రమాల ద్వారా కోట్లాది మందికి భరోసా కల్పిస్తున్నామని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా 15 లక్షలకు పైగా కొత్త రేషన్ కార్డులు జారీ చేసినట్లు వెల్లడించారు. మహిళల ఆర్థిక సాధికారత కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. విద్య, ఉపాధి, వైద్య రంగాల్లో ప్రభుత్వం చేపట్టిన చర్యలను కూడా ముఖ్యమంత్రి వివరించారు. గత 32 నెలల్లో ప్రభుత్వ శాఖల్లో 72 వేలకుపైగా ఉద్యోగ నియామకాలు పూర్తి చేశామని తెలిపారు. గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్-3, గ్రూప్-4, డీఎస్సీ నియామకాలను విజయవంతంగా పూర్తి చేసి అభ్యర్థులకు నియామక పత్రాలు అందించినట్లు చెప్పారు. గోషామహల్‌లో రెండువేల పడకల నూతన ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణంతో పాటు వరంగల్‌లో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, పలు కొత్త వైద్య కళాశాలలు, నర్సింగ్ కళాశాలలు, పారా మెడికల్ సంస్థలను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. డ్రగ్స్, ఆహార కల్తీ నియంత్రణ కోసం ప్రత్యేకంగా "టీజీ సేఫ్" వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ ప్రపంచంతో పోటీ పడుతోందని, అందుకే ప్రపంచ స్థాయి పెట్టుబడులను ఆకర్షించే విధంగా ప్రభుత్వం పని చేస్తోందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఐటీ ఎగుమతులు రూ. 3.97 లక్షల కోట్లకు చేరాయని, ప్రత్యక్ష ఐటీ ఉద్యోగాలు 12 లక్షలకు పైగా పెరిగాయని వెల్లడించారు. హైదరాబాద్‌లో 355కు పైగా గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్లు కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయని, కొత్త పెట్టుబడులు రాష్ట్రానికి వస్తున్నాయని చెప్పారు. భారత్ ఫ్యూచర్ సిటీ, మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టులు హైదరాబాద్ రూపురేఖలను మార్చబోతున్నాయని పేర్కొన్నారు. సంక్షేమం, అభివృద్ధి అనే రెండు లక్ష్యాలను సమాంతరంగా సాధిస్తూ తెలంగాణను దేశానికే ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని రేవంత్ రెడ్డి తన స్వాతంత్ర్య దినోత్సవ సందేశంలో స్పష్టం చేశారు

# మహిళాసాధికారతకు కొత్త ఊతం

మెదటి పేజీ తరువాయి



నల్లగొండ, ఆగస్టు 15 (మనప్రజాప్రతినిధి): మహిళల ఆర్థిక సాధికారతను మరింత బలోపేతం చేసే దిశగా నల్లగొండ జిల్లాలో కీలక కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ఎస్ఎల్‌బీసీ గంధంవారిగూడెంలో 1.20 ఎకరాల విస్తీర్ణంలో రూ. 3.50 కోట్ల వ్యయంతో నిర్మించిన 'నీలగిరి మహిళా శక్తి పెట్రోల్ పంపు'ను రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రారంభించారు. మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు వారి ఆర్థిక స్వావలంబనకు ఈ ప్రాజెక్టు దోహదపడుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా అదే ప్రాంగణంలో రూ. 2.50 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న 'నీలగిరి మహిళా మార్ట్'కు మంత్రి శంకుస్థాపన చేశారు. మహిళా సంఘాల ఉత్పత్తులకు మార్కెట్ అవకాశాలు కల్పించడం, స్వయం సహాయక సంఘాల కార్యకలాపాలను ప్రోత్సహించడం, స్థానిక మహిళలకు వ్యాపార అవకాశాలు అందించడం ఈ మార్ట్ ప్రధాన లక్ష్యమని వివరించారు. గ్రామీణ మహిళల ఆర్థికాభివృద్ధికి ఇది ఒక కీలక వేదికగా మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రభుత్వం మహిళా సాధికారతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని మంత్రి తెలిపారు. మహిళలు కేవలం కుటుంబాల అభివృద్ధికే కాకుండా రాష్ట్ర ఆర్థికాభివృద్ధిలో కూడా భాగస్వాములు కావాలని ప్రభుత్వం ఆకాంక్షిస్తోందన్నారు. ఈ లక్ష్యంతోనే వివిధ సంక్షేమ, ఉపాధి పథకాలను అమలు చేస్తూ మహిళలకు అన్ని రంగాల్లో అవకాశాలు కల్పిస్తున్నామని చెప్పారు. పెట్రోల్ పంపు, మహిళా మార్ట్ వంటి ప్రాజెక్టులు మహిళలకు ప్రత్యక్షంగా ఉపాధిని అందించడమే కాకుండా, స్థానిక ఆర్థిక వ్యవస్థకు కూడా ఊతమిస్తాయని అధికారులు తెలిపారు. మహిళలు స్వంతంగా వ్యాపారాలు నిర్వహించేలా ప్రోత్సహించడం ద్వారా వారి ఆదాయ వనరులు పెరుగుతాయని పేర్కొన్నారు. స్వయం సహాయక సంఘాల సభ్యులకు కూడా ఈ ప్రాజెక్టుల ద్వారా కొత్త అవకాశాలు లభించే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో భువనగిరి ఎంపీ రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, నల్లగొండ మేయర్ బుర్రి చైతన్య, జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్‌తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. కార్యక్రమానికి స్థానిక మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై ఆనందం వ్యక్తం చేశారు. మహిళలు ఆర్థికంగా బలపడితే కుటుంబాలు, సమాజం, రాష్ట్రం అభివృద్ధి చెందుతాయని మంత్రి పేర్కొన్నారు. మహిళల స్వావలంబన, ఉపాధి, వ్యాపారాభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఇలాంటి మరిన్ని కార్యక్రమాలను రాష్ట్రవ్యాప్తంగా విస్తరించి మహిళా సాధికారతను మరింత ముందుకు తీసుకెళ్తామని స్పష్టం చేశారు.

# ఆలయంలో బాలికపై లైంగిక దాడి


మెదటి పేజీ తరువాయి



హైదరాబాద్, ఆగస్టు 15 (మనప్రజాప్రతినిధి): సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని రామచంద్రాపురంలో జరిగిన ఓ ఘటన తీవ్ర కలకలం రేపింది. స్థానిక ఆలయంలో అర్చకుడిగా పనిచేస్తున్న వృద్ధ పూజారి ఓ మైనర్ బాలికతో అనుచితంగా ప్రవర్తించినట్లు ఆరోపణలు వెలుగులోకి వచ్చాయి. ఈ ఘటనకు సంబంధించిన సమాచారం బయటకు రావడంతో స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పవిత్రమైన ఆలయ ప్రాంగణంలో ఇలాంటి సంఘటన చోటుచేసుకోవడం ఆందోళనకు గురిచేసింది. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. స్థానికుల కథనం ప్రకారం, ఆలయంలోని గర్భగుడి వద్ద అనుమానాస్పద పరిస్థితులు కనిపించడంతో కొందరు గ్రామస్తులు అప్రమత్తమయ్యారు. ఆలయానికి బయట నుంచి తాళం వేసి ఉండటం వారిలో అనుమానాలను మరింత పెంచింది. దీంతో గ్రామ పెద్దలు, స్థానికులు కలిసి ఆలయ తలుపులు తెరిచి పరిశీలించినట్లు సమాచారం. ఆ సమయంలో పూజారి బాలికతో అనుచితంగా ప్రవర్తిస్తున్నట్లు గుర్తించిన వారు వెంటనే అతడిని అదుపులోకి తీసుకుని పోలీసులకు సమాచారం అందించినట్లు తెలిసింది. సమాచారం అందుకున్న రామచంద్రాపురం పోలీసులు వెంటనే ఘటనాస్థలికి చేరుకున్నారు. బాధిత బాలికను రక్షించి సురక్షిత ప్రాంతానికి తరలించారు. నిందితుడిగా ఆరోపణలు ఎదుర్కొంటున్న పూజారిని అదుపులోకి తీసుకుని విచారణ ప్రారంభించారు. బాధితురాలు మైనర్ కావడంతో ఆమె వ్యక్తిగత వివరాలను గోప్యంగా ఉంచుతూ చట్టపరమైన ప్రక్రియను కొనసాగిస్తున్నారు. బాలల రక్షణకు సంబంధించిన నిబంధనల ప్రకారం కేసును నమోదు చేసినట్లు సమాచారం. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు వివిధ కోణాల్లో ఆధారాలు సేకరిస్తున్నారు. సంఘటన జరిగిన పరిస్థితులు, బాధితురాలు అక్కడికి ఎలా చేరుకుంది, నిందితుడితో ఏమైనా ముందస్తు పరిచయం ఉందా వంటి అంశాలను పరిశీలిస్తున్నారు. అలాగే ఆలయ పరిసరాల్లోని వ్యక్తుల నుంచి కూడా వివరాలు సేకరిస్తున్నారు. ఘటనకు సంబంధించిన వీడియోలు, ఇతర సాక్ష్యాలను పరిశీలిస్తూ వాస్తవాలను నిర్ధారించే పనిలో ఉన్నారు. స్థానికులు మాత్రం ఆలయ ప్రాంగణంలో ఇలాంటి ఘటన జరగడం పట్ల తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పవిత్ర ప్రదేశాల్లో భద్రతా చర్యలు మరింత బలోపేతం చేయాలని కోరుతున్నారు. బాలికలకు రక్షణ కల్పించే విషయంలో అన్ని వర్గాలు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడుతున్నారు. నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రస్తుతం బాధితురాలికి అవసరమైన వైద్య, న్యాయ సహాయం అందించే చర్యలు కొనసాగుతున్నాయి. వైద్య పరీక్షలు, వాంగ్మూలాల సేకరణ వంటి ప్రక్రియలను పోలీసులు చేపడుతున్నారు. దర్యాప్తు పూర్తయిన తర్వాత ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు వెల్లడయ్యే అవకాశం ఉంది. కేసును అత్యంత ప్రాధాన్యంతో విచారిస్తున్నామని, చట్టప్రకారం అవసరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు.

# దేశ అభివృద్ధిపై కేటీఆర్ విమర్శలు

మెదటి పేజీ తరువాయి



అభిప్రాయపడ్డారు. తెలంగాణ అంశంపై మాట్లాడుతూ రాష్ట్ర ఉద్యమానికి వ్యతిరేకంగా ఉన్న వ్యక్తే ప్రస్తుతం ముఖ్యమంత్రిగా ఉన్నారని విమర్శించారు. తెలంగాణ అభివృద్ధిపై ప్రస్తుత ప్రభుత్వానికి స్పష్టమైన దృష్టి లేదని ఆరోపించారు. గత బీఆర్ఎస్ పాలనలో అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలు ఇప్పటికీ గుర్తుచేసుకుంటున్నారని అన్నారు. విద్యుత్ సరఫరా, సాగునీటి ప్రాజెక్టులు, సంక్షేమ పథకాల అమలులో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రత్యేక గుర్తింపు సాధించిందని కేటీఆర్ పేర్కొన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై వస్తున్న విమర్శలను ఖండిస్తూ తెలంగాణ అభివృద్ధి పథంలోనే కొనసాగుతుందని చెప్పారు. బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రం వేగంగా ముందుకు సాగిందని ఆయన వ్యాఖ్యానించారు. పార్టీ భవిష్యత్ కార్యాచరణపై మాట్లాడుతూ జిల్లాల్లో పార్టీ కార్యక్రమాలను మరింత విస్తరించాలని కార్యకర్తలకు సూచించారు. తెలంగాణ భవన్ నిర్మాణానికి 20 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఆ భవనం తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిందని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వస్తుందని, రాష్ట్రాన్ని తిరిగి అభివృద్ధి పథంలో నడిపిస్తామని కేటీఆర్ విశ్వాసం వ్యక్తం చేశారు.

# తిరుమలలో ఘన స్వాతంత్ర్య వేడుకలు

తరువాయి భాగం



పాల్గొన్నారు. వేడుకలు దేశభక్తి వాతావరణంలో ఘనంగా జరిగాయి. జాతీయ పతాకావిష్కరణ అనంతరం భద్రతా సిబ్బంది గౌరవ వందనం సమర్పించారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ వారి సేవలకు నివాళులు అర్పించారు. దేశ స్వేచ్ఛ కోసం పోరాడిన మహనీయుల కృషి ఫలితంగానే నేటి స్వేచ్ఛా వాతావరణం సాధ్యమైందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. వారి ఆశయాలను కొనసాగించడం ప్రతి భారతీయుడి బాధ్యత అని అభిప్రాయపడ్డారు. స్వాతంత్ర్య దినోత్సవం దేశ చరిత్రలో అత్యంత గౌరవప్రదమైన సందర్భంగా నిలుస్తుందని కార్యక్రమంలో పాల్గొన్నవారు పేర్కొన్నారు. దేశ సమైక్యత, సార్వభౌమాధికారాన్ని కాపాడుకోవడం ప్రతి పౌరుడి కర్తవ్యమని అన్నారు. దేశ అభివృద్ధి కోసం సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య స్ఫూర్తిని భావితరాలకు అందించాల్సిన అవసరం ఉందని వివరించారు. కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యులు నరేష్, నన్నపనేని సదాశివరావుతో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు. జెండావందనం కార్యక్రమంలో పాల్గొన్న సిబ్బంది పరస్పరం స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. దేశభక్తి గీతాలు, జాతీయ పతాక రంగులతో అలంకరించిన ప్రాంగణం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగాయి.భారతదేశం అభివృద్ధి పథంలో మరింత వేగంగా ముందుకు సాగాలని, ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పలువురు అధికారులు సూచించారు. దేశ సేవను అత్యున్నత ధర్మంగా భావించి పనిచేయాలని యువతకు పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ఎప్పటికీ మరువరాదని పేర్కొన్నారు. జాతీయ విలువలను పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని వివరించారు. వేడుకల ముగింపులో జైహింద్ నినాదాలతో ప్రాంగణం మార్మోగింది. దేశ ఐక్యత, సమగ్రత, అభివృద్ధి కోసం అందరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య స్ఫూర్తిని నిత్య జీవితంలో ఆచరణలో పెట్టాలని సూచించారు. దేశ ప్రగతికి తమ వంతు సహకారం అందిస్తామని పాల్గొన్నవారు సంకల్పం వ్యక్తం చేశారు.

# ఘనంగా 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



మనప్రజాప్రతినిధి// మేడ్చల్:కలెక్టరేట్ ప్రాంగణంలో ఘనంగా 80వ, స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు.జాతీయ జెండాను ఎగురవేసి, పోలీసు గౌరవ వందనాన్ని స్వీకరించిన ప్రభుత్వ సలహాదారు డా.కె.కేశవరావు.మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కలెక్టరేట్ లో 80వ, స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు( పబ్లిక్ అఫైర్స్) డాక్టర్. కె. కేశవరావు పాల్గొని జాతీయ జెండా ను ఎగురవేసి పోలీస్ గౌరవ వందనాన్ని స్వీకరించారు.ఈ వేడుకలలో జిల్లా కలెక్టర్ యం.మను చౌదరి, ఉప్పల్ డిసిపి సురేష్ కుమార్, జిల్లా అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, విజయేందర్ రెడ్డి లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కేశవరావు మాట్లాడుతూ స్వాతంత్ర్యం కోసం ఎందరో మహానుభావులు వారి జీవితాలను పణంగా పెట్టారని, వారి కుటుంబాలకు కృతజ్ఞతలతో జోహార్లు అర్పించారు. ఆ త్యాగఫలంతో స్వాతంత్ర్యం సిద్ధించుకున్నామన్నారు, రాష్ట్ర అభివృద్ధికి ప్రభుత్వము చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి పథకాల అమలు తీరును ఆయన వివరించారు.తెలంగాణ రాష్ట్రం రాష్ట్రభివృద్ధికి ఆర్థిక, సామాజిక, పరిపాలన రంగాల్లో ఆదర్శవంతమైన లక్ష్యాలతో తెలంగాణ నిర్దేశించుకున్న లక్ష్యాన్ని సాధించే దిశలో కృషి చేస్తుందని పేర్కొన్నారు.ప్రభుత్వం ప్రజా పాలనను రూపకల్పన చేసి ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సంక్షేమ, అభివృద్ధి పథకాలను అర్హులై న ప్రతి ఒక్కరికి అందించి, పేదలను ఆర్థికంగా అభివృద్ధి పర్చుటకు నిరంతరం శ్రమిస్తుందని అన్నారు. ఇందులో భాగంగా గృహజ్యోతి, రేషన్ కార్డుల పంపిణీ తో పాటు లబ్దిదారులకు సన్న బియ్యం అందిస్తుందని, అలాగే విద్యా, వైద్యానికి అధిక ప్రాధాన్యతను ఇస్తుందని, బస్తీ దవఖానాలు ఏర్పాటు చేసి నిరంతరం వైద్య సేవలను అందిస్తుంది.అలాగే రాష్ట్రంలోని వసతి గృహాలలో అన్ని మౌళిక వసతుల కల్పనతో పాటు బుక్స్, యూనిఫామ్స్ అందిస్తుందన్నారు.ఈ సందర్భంగా జిల్లాలో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు తీరును సందేశం ద్వారా వివరించారు.(సందేశం ప్రతిని ఇందు వెంట జతపర్చనైనది)ఈ వేడుకలలో పాల్గొన్న స్వాతంత్ర్య సమరయోధులు జానాభాయ్, రాజారెడ్డిలను ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కె. కేశరరావు, జిల్లా కలెక్టర్ మను చౌదరి, డిసిపి, అదనపు కలెక్టర్లు శాలువ కప్పి ఘనంగాసత్కరించారు.సాంస్కృతిక కార్యక్రమాలు:విద్యాశాఖ ఆధ్వర్యంలో కీసర ఎంజిపిటిబిసి, శామీర్ పేట్ జెడ్ పిహెచ్ఎస్, ఉప్పల్ టిజిఎంఆర్, మేడిపల్లి జెడ్ పిహెచ్ఎస్, గిరిజన హాస్టల్, కుత్బుల్లాపూర్ ఎస్పీ వెల్ఫేర్ వారు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఎంతగానో ఆకర్షించాయి. ఉత్తమ నృత్యప్రదర్శనలు ఇచ్చినందున వారికి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా మెమెంటోలను అందించి, చిన్నారుల ను అభినందించారు. ప్రశంసా పత్రాల పంపిణీ:ఈ సందర్భంగా జిల్లాలోని ఉద్యోగ ధర్మంలో ఉత్తమ సేవలు అందించిన జిల్లా అధికారులకు ఉద్యోగులకు డిసిపి సురేష్ కుమార్, అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, విజయేందర్ రెడ్డి లతో కలసి జిల్లా కలెక్టర్ మన చౌదరి ప్రశంసా పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి మాలతి, , డిఇఓ రేణుక, కలెక్టరేట్ పరిపాలన అధికారి సీతారాం, ఇంచార్జ్ డిఆర్డిఓ పిడి , జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, విద్యార్థులు, ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.



# 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



మెదక్ జిల్లా//మన ప్రజాప్రతినిది ,ఆగస్టు,5:మెదక్ జిల్లా ముదిరాజ్ మహాసభ సంఘం అధ్యక్షులు మానే గండ్ల రామకృష్ణయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుట్టి అక్షయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి బండి గోపాలకృష్ణ, ఉపాధ్యక్షులు అంతంగారి వెంకటేశం, రాష్ట్ర అధ్యక్షులు నరేందర్ బండ నరేందర్,ప్రధాన కార్యదర్శి బీసా శ్రీనివాస్, ప్రచార కార్యదర్శి కుర్తివాడ శేఖర్, పెంటయ్య, బిమరి శ్రీనివాస్, ఎర్రి సాలమ్మ మహిళా కార్యదర్శి,తదితరులు పాల్గొన్నారు

# అమరావతిలో తొలిసారి స్వాతంత్ర్య వేడుకలు

తరువాయి భాగం



అమరావతి, ఆగస్టు 15 (మనప్రజాప్రతినిధి): ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో రాష్ట్ర ప్రభుత్వ అధికారిక స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను తొలిసారిగా నిర్వహించడం చారిత్రాత్మక ఘట్టంగా నిలిచింది. రాయపూడి పరేడ్ మైదానంలో నిర్వహించిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. రాష్ట్ర మంత్రులు, ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, వివిధ రంగాల ప్రముఖులు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. రాజధాని ప్రాంతంలో జరిగిన ఈ వేడుకలు దేశభక్తి, అభివృద్ధి సంకల్పం, ప్రజా భాగస్వామ్యానికి ప్రతీకగా నిలిచాయి. అమరావతి రాష్ట్ర పరిపాలనా కేంద్రంగా మరింత అభివృద్ధి చెందుతున్న తరుణంలో ఇక్కడ స్వాతంత్ర్య వేడుకలు నిర్వహించడం ప్రత్యేక ప్రాధాన్యం సంతరించుకుంది. జాతీయ పతాకావిష్కరణ అనంతరం ముఖ్యమంత్రి పోలీసు దళాలు, ఎన్సీసీ క్యాడెట్లు, వివిధ భద్రతా బలగాలు నిర్వహించిన మార్చ్‌పాస్ట్‌ను పరిశీలించారు. క్రమశిక్షణ, దేశభక్తి, సేవా భావాన్ని ప్రతిబింబించేలా జరిగిన ఈ ప్రదర్శనలు హాజరైన వారిని ఆకట్టుకున్నాయి. విద్యార్థుల్లో దేశభక్తిని పెంపొందించేలా ఎన్సీసీ క్యాడెట్లు ప్రదర్శించిన విన్యాసాలు ప్రశంసలు అందుకున్నాయి. రాష్ట్ర భద్రత, ప్రజా రక్షణ కోసం నిరంతరం సేవలందిస్తున్న పోలీసు శాఖ పాత్రను ఈ సందర్భంగా గుర్తు చేశారు. బలగాల సమన్వయం, శిక్షణా నైపుణ్యాలు కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.వేడుకల్లో భాగంగా వివిధ ప్రభుత్వ శాఖలు రూపొందించిన శకటాలు ప్రజలను విశేషంగా ఆకట్టుకున్నాయి. వ్యవసాయం, పరిశ్రమలు, విద్య, వైద్యం, సాంకేతిక రంగం, మహిళా సాధికారత, సంక్షేమ పథకాలు, మౌలిక వసతుల అభివృద్ధి వంటి అంశాలను ప్రతిబింబించేలా శకటాలను తీర్చిదిద్దారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, భవిష్యత్ లక్ష్యాలను ప్రజలకు తెలియజేసే విధంగా ఈ ప్రదర్శనలు సాగాయి. అమరావతి నిర్మాణం, రాష్ట్ర ఆర్థికాభివృద్ధి, పెట్టుబడుల ఆకర్షణ వంటి అంశాలకు సంబంధించిన ప్రదర్శనలు ప్రత్యేక ఆసక్తిని కలిగించాయి. శకటాల ద్వారా ప్రభుత్వ శాఖలు తమ పనితీరు, విజయాలను ప్రజలకు వివరించాయి. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహనీయుల త్యాగాలను స్మరించుకున్నారు. దేశ స్వేచ్ఛ కోసం ప్రాణాలను అర్పించిన సమరయోధుల సేవలను ఎన్నటికీ మరువరాదని అన్నారు. స్వాతంత్ర్యం కేవలం వేడుకలకే పరిమితం కాకుండా దేశ అభివృద్ధికి బాధ్యతగా మారాలని పేర్కొన్నారు. భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దే వికసిత్ భారత్ లక్ష్య సాధనలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. దేశ ప్రగతి, రాష్ట్ర పురోగతి పరస్పరం అనుసంధానమై ఉన్నాయని, అభివృద్ధి ఫలాలు ప్రతి కుటుంబానికి చేరేలా కృషి చేయాలని సూచించారు.స్వర్ణాంధ్ర-2047 లక్ష్యాన్ని ప్రస్తావిస్తూ రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా నిలిపేందుకు ప్రభుత్వం సమగ్ర కార్యాచరణతో ముందుకు సాగుతోందని ముఖ్యమంత్రి వెల్లడించారు. పెట్టుబడుల ఆకర్షణ, పారిశ్రామిక అభివృద్ధి, ఉపాధి కల్పన, ఆధునిక మౌలిక సదుపాయాల నిర్మాణం, నైపుణ్యాభివృద్ధి వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. యువతకు ప్రపంచ స్థాయి అవకాశాలు కల్పించడం, రైతుల ఆదాయాన్ని పెంచడం, మహిళల ఆర్థిక సాధికారతను బలోపేతం చేయడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యాలుగా పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజల సహకారం, కృషి, నమ్మకంతోనే స్వర్ణాంధ్ర కల సాకారమవుతుందని ఆయన అన్నారు. అమరావతిలో తొలిసారిగా జరిగిన ఈ స్వాతంత్ర్య వేడుకలు రాష్ట్ర చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచాయి. రాజధాని నిర్మాణంపై ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించడంతో పాటు అభివృద్ధి దిశగా రాష్ట్ర సంకల్పాన్ని ప్రతిబింబించాయి. దేశభక్తి, క్రమశిక్షణ, అభివృద్ధి భావనలను సమన్వయం చేస్తూ నిర్వహించిన ఈ కార్యక్రమం హాజరైన వారిలో స్ఫూర్తిని నింపింది. రాజధాని అమరావతి భవిష్యత్‌లో పరిపాలన, ఆర్థికాభివృద్ధి, సాంకేతిక పురోగతికి కేంద్రంగా అవతరించాలన్న ఆకాంక్షలు ఈ వేడుకల్లో ప్రతిధ్వనించాయి. రాష్ట్ర ప్రజలందరికీ మరోసారి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ అభివృద్ధి పథంలో కలిసి ముందుకు సాగాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు.

# జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్



మనప్రజాప్రతినిధి// దినపత్రిక మిర్యాలగూడ ఆగస్టు 15:మిర్యాలగూడ లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఎమ్మెల్సీ శ్రీ కేతావత్ శంకర్ నాయక్ క్యాంపు కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ జాతీయ జెండాను ఆవిష్కరించి దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన స్వాతంత్ర్య సమరయోధుల సేవలను స్మరించుకున్నారుఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు కార్యాలయ ప్రాంగణంలో దేశభక్తి నినాదాలు జాతీయ గీతంతో వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగాయిఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశ అభివృద్ధి ప్రజాస్వామ్య పరిరక్షణ సామాజిక న్యాయం కోసం ప్రతి ఒక్కరూ ఐక్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని దేశ ప్రగతికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని అన్నారు వేడుకల్లో పాల్గొన్న నాయకులుకార్యకర్తలు అభిమానులకు ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు

# స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ



మనప్రజాప్రతినిధి// మిర్యాలగూడ ఆగస్టు 15:నల్గొండ జిల్లా పౌర సరఫరాల శాఖఆధ్వర్యంలో నల్గొండ జిల్లా కలెక్టరేట్‌లోని ఉదయాదిత్య భవన్‌లో నిర్వహించిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి రోడ్లు, భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారుఈ కార్యక్రమంలో నల్గొండ పార్లమెంట్ సభ్యులు కుందూర్ రఘువీర్ రెడ్డి మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి నల్గొండ జిల్లాకు చెందిన పలువురు శాసనసభ్యులు, ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారుఈ సందర్భంగా మిర్యాలగూడ నియోజకవర్గానికి చెందిన లబ్ధిదారులకు ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బి ల్ ర్ , మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఎంపీ కుందూర్ రఘువీర్ రెడ్డి కలిసి స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారుప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి సమర్థవంతంగా చేరేలా చర్యలు తీసుకుంటున్నామని, స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా ప్రజలకు మరింత పారదర్శకంగా, సులభంగా పౌర సరఫరాల సేవలు అందుబాటులోకి వస్తాయని ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు పూర్తిస్థాయిలో అందేలా నిరంతరం కృషి చేస్తామని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులతో పాటు మిర్యాలగూడ నియోజకవర్గం అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు

# బీజేవైఎం ఇల్లంతకుంట మండల అధ్యక్షుడిగా మంత్రి అరుణ్ ఏకగ్రీవం



మనప్రజాప్రతినిధి/ మనకొండూరు తేదీ 15 ఆగస్టు:భారతీయ జనతా పార్టీ సంస్థాగత నిర్మాణంలో భాగంగా బీజేపీ యువ మోర్చా (బీజేవైఎం) ఇల్లంతకుంట మండల అధ్యక్షుడిగా గాలిపెల్లి గ్రామానికి చెందిన మంత్రి అరుణ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ విషయాన్ని బీజేపీ మండల అధ్యక్షుడు భూమల అనిల్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ నియామక నిబంధనలు తక్షణమే అమల్లోకి వస్తాయని ఆయన పేర్కొన్నారు.పార్టీ శ్రేణులంతా ఈ నిర్ణయాన్ని స్వాగతించి,పార్టీ బలోపేతానికి ముందుకు తీసుకువెళ్లాలని అనిల్ కుమార్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపిన మంత్రి అరుణ్.బీజేవైఎం మండల అధ్యక్షుడిగా తన ఏకగ్రీవ ఎన్నికకు సహకరించిన పార్టీ ముఖ్య నాయకులకు,కార్యకర్తలకు మంత్రి అరుణ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తనపై నమ్మకంతో అప్పగించిన ఈ బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తూ,మండలంలో యువతను పార్టీ వైపు ఆకర్షించేలా శ్రమిస్తానని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



మన ప్రజ ప్రతినిధి తెలుగు దీన పత్రిక మెదక్ జిల్లా చేగుంట ఆగష్టు 15, : స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని కరీంనగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో సోమ్లాతాండ సర్పంచ్ ప్రవళిక- రమేష్ పాల్గున్నారు, అనంతరం పాఠశాల విద్యార్థులందరికీ ఎగ్జామ్ ప్యాడ్స్‌ను బహుకరించారు. పాఠశాలలో నిర్వహించిన వివిధ క్రీడాలో గెలిచినా విద్యార్థులకు బహుమతులను ప్రదానంజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ బాలమణి, కరీంనగర్, రాంపూర్, సోమ్లాతాండ, గ్రామాల సర్పంచులు, వార్డు సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



మన ప్రజాప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్: 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని కాప్రా మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ, దేశ అభివృద్ధి, సమగ్ర ప్రగతి కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.దేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో మహనీయులు చేసిన త్యాగాలు, పోరాటాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. ప్రజల ఐక్యత, సమైక్యతతో దేశాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో డీసీ రవీంద్ర సాగర్ మాజీ కార్పొరేటర్ లు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కటింగ్ షాపుల బంద్....



మనప్రజాప్రతినిధి// మిర్యాలగూడ ఆగస్టు 15: స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా మిర్యాలగూడ పట్టణంలోని రేట్లు పెరుగుదల పై కటింగ్ షాపుల బందు ను నాయి బ్రాహ్మణులు శనివారం సంపూర్ణంగా బందు చేయడం జరిగిందని పట్టణ అధ్యక్షుడు రాయించు నరసింహ అన్నారు. అనంతరం పట్టణంలోని చింతపల్లి బైపాస్ రోడ్ లో గల నూతన కార్యాలయంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యదర్శి ఆలగడప గిరిధర్ హాజరై సంఘ సభ్యులతో కలిసి జెండా ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ నాయి బ్రాహ్మణులు అందరూ కలిసికట్టుగా ఉంటే సాధించలేనిది ఏది ఉండదని,సంఘ సభ్యులు సూచించిన రేట్ల ప్రకారం ప్రతి ఒక్కరు తీసుకోవాలని సంఘం యొక్క నియమ నిబంధన ప్రతి ఒక్కరు పాటించాలన్నారు. అనంతరం రేట్ల పట్టిక పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గౌరవఅధ్యక్షులు,మాజీ అధ్యక్షులు, జిల్లా సంఘ సభ్యులు,సీనియర్ సంఘ సభ్యులు, కోశాధికారి,కార్యదర్శి పట్టణ సర్వ సభ్యులు నాయి బ్రాహ్మణ సోదరులందరూ పాల్గొన్నారు

# 80 వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని...
## మిర్యాలగూడ గ్రంధాలయంలో జెండా ఆవిష్కరణ



మన ప్రజా ప్రతినిధి దినపత్రిక మిర్యాలగూడ ఆగస్టు 15: మిర్యాలగూడ పట్టణంలోని లైబ్రేరియన్ శ్యామ్ సార్ అసిస్టెంట్ లైబ్రేరియన్ సుధాకర్, బీసీ జేఏసీ కో కన్వీనర్ చేగొండి మురళి యాదవ్శివ శ్రీకాంత్ సార్, మధు శ్రీనివాస్ కె సూర్య రావు బాసాని లక్ష్మణ్ లహరి నాయక్ గ్రంధాలయం పాఠకులు విద్యార్థులు పాల్గొన్నార

# ఘనంగా 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు
## వాడవాడల రెపరెపాలాడిన మువ్వన్నెల జెండా



మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట ఆగస్టు 15:చేగుంట మండలంలో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి, వాడవడల మువ్వన్నెల జెండా రేపరేపాలడింది, పట్టణ కేంద్రం లో ఉన్న తహశీల్దార్ కార్యాలయంలో,ఏమ్మార్వో బాల లక్ష్మి,,మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో,ఎంపిడిఓ చిన్న రెడ్డీ ,పోలీస్టేషన్ లో ఎస్ ఐ చైతన్య కుమార్ రెడ్డి ,మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఛైర్మన్ తాడేం వెంగళ్ రావు ,గ్రామ పంచాయితీ కార్యాలయంలో సర్పంచ్ సంద్రుగు స్రవంతి సతీష్ ,,చందాయిపేట్ లోని గాంధీ విగ్రహం వద్ద ఉపసర్పంచ్ పబ్బ నగేష్ గుప్తా, విగ్రహం పప్రభుత్వ పాటశాలలో హెడ్మాస్టార్ శ్రీ కిషన్ ,జాతీయ జెండాను ఆవిష్కరించి స్వతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు.

# దోమ ప్రభుత్వ పాఠశాల టాపర్లకు సిల్వర్ మెడల్ బహుకరణ




దోమ, ప్రజా ప్రతినిధి, (ఆగష్టు 15):దోమ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 80వ స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు గౌడ్ పాఠశాలలో మువ్వన్నెల జెండా ఎగురవేశారు. గ్రామ మాజీ సర్పంచ్ మాలి రామచంద్రా రెడ్డి 2026లో నిర్వహించిన పదవ తరగతి పరీక్షల్లో అత్యధిక మార్పులు సాధించిన ప్రథమ, ద్వితీయ, విద్యార్థులకు తులం విలువ గల వెండి పథకాలు అందజేశారు.ఈ సందర్భంగా రాంచంద్రారెడ్డి మాట్లాడుతూ ఈ సంవత్సరం కూడా విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించి సిల్వర్ మెడల్ అందుకోవాలన్నారు.గత సంవత్సరము అత్యధిక మార్కులు సాధించి బాసర ట్రిపుల్ ఐటీ లో చదువుతున్న విద్యార్థిని ప్రేరణ అందుబాటులో లేనందున తండ్రి రాఘవేంద్రరావుకు అమ్మాయి తరఫున మెడల్ ను అందజేశారు. ద్వితీయ బహుమతి పొందిన అమ్మాయి వైశాలి తరపున ప్రధానో పాధ్యాయులకు మెడల్ ను అందజేశారు. ప్రోత్సాహక బహుమతుల వల్ల విద్యార్థులలో పోటీ తత్వం పెరుగుతుందని ఈ సంవత్సరం కూడా బాగా చదివి మన దోమ పాఠశాలకు చక్కని పేరు తేవాలని కోరారు. స్వాతంత్రం కోసం అసువులు బాసిన త్యాగధనులను గుర్తించాలని వారి ఆకాంక్షలను నెరవేర్చాలని విద్యార్థులకు హితవు పలికారు. ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ నినాదమైన సత్యము ,శాంతి, అహింస, వంటి నినాదాలను పాటించాలని సమ సమాజ నిర్మాణం కోసం పాటుపడాలని స్వాతంత్ర పలాలు అందరికీ అందాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మాలి శివకుమార్ రెడ్డి, ఉప సర్పంచ్ కవిత రమేష్ ,అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ మల్కాపురం సునంద,వార్డ్ మెంబర్లు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించిన కాంగ్రెస్ శ్రేణులు



మన ప్రజాపతినిధి తెలుగు దీనపత్రిక మేడ్చల్:మేడ్చల్ జిల్లా కీసర సర్కిల్ పరిధి జవహర్ నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ మాజీ మేయర్ మరియు డివిజన్ అధ్యక్షులు దొంతగాని శాంతి కోటేష్ గౌడ్ గారి అధ్యక్షతన ఘనంగా 80వ భారత స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమ వేడుకలు డివిజన్ పరిధిలో పలు కాలనీ లలో జెండా ఆవిష్కరణ.ఈ కార్యక్రమం లో మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ ముఖ్య అతిధులుగా తెలంగాణ స్టేట్ ఎస్సీ విభాగం వైస్ చైర్మన్ డాక్టర్ గడ్డం శ్రీనువాస్ మరియు మేడ్చెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కళ్ళే పల్లి సదనంద్,మాజీ సర్పంచ్ శంకర్ గౌడ్,మాజీ అధ్యక్షులు బల్లి శ్రీను, మాజీ కార్పొరేటర్లు కృష్ణ గౌడ్,ఏడ్ల శ్రీనివాస్ రెడ్డి,కుతాడి సాయికుమార్, సుబ్రమణ్యం,మాజీ ఎంపీటీసీ బొబ్బిలి మంజుల,కో ఆప్షన్ శ్వేత ముకేశ్,మరియు మాజీ అధ్యక్షులు మాట్ల వినయ్,ఓబీసీ చైర్మన్ పసుపులేటి భాస్కర్ ఎస్సీ సెల్ చైర్మన్ కొలిపాక సాయికిరణ్,మాట్ల శ్రీను, అశోక్ గుప్తా,డిఎస్ఎస్ వెంకటేష్,గాజ్వెల్ శంకర్,నాయకం భాస్కర్, కొయ్యడ అజయ్, జగదీష్,ప్రసాద మరియు సినీయర్ నాయకులు పాల్గొన్నారు.

# చిన్నారులచే దేశభక్తి జెండాను ఎగరేసిన కోట ఎస్సై పవన్ కుమార్




మనప్రజాప్రతినిధి//ఆగస్టు 15: తిరుపతి జిల్లా గూడూరు నియోజకవర్గం కోట మండలం జాతీయ గీతాలతో మార్మోగిన పోలీస్‌స్టేషన్ ప్రాంగణంకోట మండల కేంద్రంలోని కోట పోలీస్‌స్టేషన్‌లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ, వేడుకలనుశనివారం,ఘనంగా నిర్వహించారు. ఎస్సై పవన్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో పోలీసు సిబ్బంది,విద్యార్థినీలు, స్థానికులు పాల్గొని జాతీయ స్ఫూర్తినిచాటారుఈ సందర్భంగా ఎస్సై పవన్‌కుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించి, జెండాకు వందనం చేశారు.అనంతరం జాతీయ గీతంతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. పోలీస్‌స్టేషన్ ప్రాంగణంలో జాతీయ జెండా రెపరెపలాడుతుండగా,దేశభక్తి నినాదాలతో ఆ ప్రాంతం మార్మోగింది.వేడుకల్లో భాగంగా విద్యార్థినీలు ఆలపించిన దేశభక్తి గీతాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థినీలు తమ గానంతో దేశభక్తిని చాటుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. వారి ప్రదర్శనను ఎస్సై పవన్‌కుమార్ అభినందించారు.విద్యార్థులకు ప్రజలకు సీట్లు పంచిపెట్టి స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎస్సై పవన్‌కుమార్ మాట్లాడుతూ ఎందరో మహనీయుల త్యాగాలు,పోరాటాల ఫలితంగానే దేశానికి స్వాతంత్ర్యం లభించిందని పేర్కొన్నారు.స్వాతంత్ర్య సమరయోధులు దేశం కోసం చేసిన త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు.స్వేచ్ఛా భారతదేశ నిర్మాణంలో మహనీయులు చూపిన మార్గం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని తెలిపారు.దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన స్వాతంత్ర్య సమరయోధుల సేవలను ఈ సందర్భంగా ఆయన కొనియాడారు.వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లే బాధ్యత ప్రతి పౌరుడిపైనా ఉందన్నారు.దేశ అభివృద్ధి,ప్రజల సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా పనిచేయాలని పిలుపునిచ్చారు.అలాగే యువతలో దేశభక్తి,జాతీయ సమైక్యతా భావాలను పెంపొందించాల్సిన అవసరం ఉందని ఎస్సై పవన్‌కుమార్ పేర్కొన్నారు.విద్యార్థులు క్రమశిక్షణ,నైతిక విలువలు, దేశభక్తితో ముందుకు సాగాలని సూచించారు.దేశం పట్ల బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు.కోట పోలీస్‌స్టేషన్‌లో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో సాగాయి.ఈ కార్యక్రమంలో పోలీస్‌స్టేషన్ సిబ్బంది, విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు

## స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ జెండాను ఆవిష్కరించిన కలెక్టర్



మనప్రజాప్రతినిధి//ఖమ్మం జిల్లా :స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకొని దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి... జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ ప్రజా సంక్షేమం, అభివృద్ధి ఫలాలు ప్రతి గడపకు చేరేలా ఉద్యోగులు కృషి చేయాలి కలెక్టర్ క్యాంప్ ఆఫీస్, జడ్పీ కార్యాలయాలలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు.. జాతీయ జెండాను అవిష్కరించిన జిల్లా కలెక్టర్ ఖమ్మంస్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు, మహనీయుల ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో శనివారం జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. అంతకుముందు జాతిపిత మహాత్మా గాంధీ, భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను సైతం త్యాగం చేసిన స్వాతంత్ర్య సమరయోధులను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. అనంతరం జిల్లా పరిషత్ కార్యాలయంలో జాతిపిత మహాత్మా గాంధీ, భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి, స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని కలెక్టర్ జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూలి, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని, నేటి స్వేచ్ఛ వెనుక ఎన్నో త్యాగాలు ఉన్నాయన్నారు. ప్రజలు బాధ్యతతో దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని, ఉద్యోగులు నిబద్ధతతో సేవ చేయాలని, దేశ ఐక్యత, ప్రజాస్వామ్య విలువలను కాపాడాలని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధులు కలలు కన్న సమసమాజ స్థాపన, సామాజిక న్యాయం, సమానత్వం, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి హక్కులతో పాటు బాధ్యతలను కూడా కల్పించిందని, రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడుతూ ప్రజాసేవలో నిబద్ధతతో పనిచేయాలని అధికారులకు సూచించారు. జిల్లా అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలను సమర్థవంతంగా ప్రజలకు చేరేలా అధికారులు, సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా దేశ ఐక్యత, సమగ్రతను కాపాడుతూ ప్రజలందరూ పరస్పర సోదరభావంతో ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు. అభివృద్ధి ఫలాలు ప్రతి ఒక్కరికీ అందేలా సమష్టి కృషి చేయాలని, ఖమ్మం జిల్లాను అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పి సీఈవో దీక్షారైనా, పంచాయతీ రాజ్ ఎస్ఈ వెంకటరెడ్డి, ఈఈ మహేష్ బాబు, కలెక్టర్ క్యాంప్ కార్యాలయ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టరేట్ లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అదనపు కలెక్టర్



మన ప్రజాప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా:స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని విధులు నిర్వర్తించాలి... అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ బాధ్యతా యుతంగా భాగస్వాములు కావాలి ఉద్యోగులు తమ విధులను సమర్థవంతంగా, నిబద్ధతతో నిర్వహించాలి ఖమ్మం, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని విధులు నిర్వర్తించాలని అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఖమ్మం జిల్లా కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాకు గౌరవ వందనం సమర్పించారు. అనంతరం అధికారులు, ఉద్యోగులను ఉద్దేశించి అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూలి దేశానికి స్వాతంత్ర్యం సాధించడం వెనుక ఎందరో స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు, పోరాటాలు ఉన్నాయని అన్నారు. దేశం కోసం ప్రాణాలను సైతం త్యాగం చేసిన మహనీయుల సేవలను, త్యాగాలను ప్రతి ఒక్కరూ ఎల్లప్పుడూ స్మరించుకోవాలని పేర్కొన్నారు. స్వాతంత్ర్యం ద్వారా లభించిన హక్కులతో పాటు ప్రతి ఒక్కరిపై బాధ్యతలు కూడా ఉన్నాయని తెలిపారు. దేశాభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వ ఉద్యోగులు ప్రజలకు అందుబాటులో ఉంటూ, తమ విధులను సమర్థవంతంగా, నిబద్ధతతో, బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని అన్నారు. ప్రభుత్వ పథకాలు, సంక్షేమ కార్యక్రమాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా అధికారులు, ఉద్యోగులు సమన్వయంతో పనిచేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడం ద్వారా ప్రభుత్వంపై ప్రజల నమ్మకాన్ని మరింత పెంపొందించాలని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని నిజాయితీ, క్రమశిక్షణ, అంకితభావంతో విధులు నిర్వహిస్తూ జిల్లా అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని అదనపు కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి రామ్మూర్తి, జిల్లా అధికారులు, కలెక్టరేట్ అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సతీష్ రెడ్డి సేవలకు జిల్లా స్థాయి గుర్తింపు



మాడుగులపల్లి, ఆగష్టు 15 (ప్రజా ప్రతినిధి):స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా నల్గొండ జిల్లా కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో, చెరువుపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి బీరవెల్లి సతీష్ రెడ్డికి ఉత్తమ ఉద్యోగి అవార్డు లభించింది. జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చేతుల మీదుగా సతీష్ రెడ్డి అవార్డుతో పాటు ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. గ్రామపంచాయతీలో ప్రజలకు అందిస్తున్న సేవలు, ప్రభుత్వ కార్యక్రమాల అమలులో చూపుతున్న చొరవ, గ్రామ అభివృద్ధికి చేస్తున్న కృషిని గుర్తించి ఆయనను ఉత్తమ ఉద్యోగిగా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా సతీష్ రెడ్డి మాట్లాడుతూ, ఉత్తమ ఉద్యోగి అవార్డు అందుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ గుర్తింపు తన బాధ్యతను మరింత పెంచిందని, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. అవార్డు అందుకున్న సతీష్ రెడ్డిని పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు అభినందించారు.

## 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న బీవీఆర్




(ప్రజా ప్రతినిధి) న్యూస్ ఆగస్టు 15 తిరుపతి జిల్లా గూడూరు నియోజకవర్గం చిట్టమూరు మండలం ఇవాళ భారతదేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని చిట్టమూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీపీ శ్రీమతి సన్నారెడ్డి విజయలక్ష్మి గారితో కలిసి మండల పరిషత్ ఉపాధ్యక్షులు, వైసీపీ బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి బీవీ రమణయ్య పాల్గొన్నారు. ముందుగా జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని, అనంతరం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారుదేశ,స్వాతంత్ర్య పోరాటంలో భాగంగా ఆనాటి విశేషాలను వివరిస్తూ పలువురు మహనీయులైన స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో చిట్టమూరు మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ సన్నారెడ్డి శ్రీనివాసులు రెడ్డి, జెడ్పిటిసి చిప్పల వెంకటయ్య, గునపాటి పాళెం ఎంపీటీసీ పక్కిరయ్య పలువురు మండల అధికారులు విద్యార్థులు పాల్గొన్నారు

## ఆదర్శ పాఠశాలలో ఘనంగా 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



వేములపల్లి, ఆగస్టు 15 (ప్రజా ప్రతినిధి):మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వేములపల్లి మండల ఎస్సై వెంకటేశ్వర్లు హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, భారత స్వాతంత్ర్యం కోసం పోరాడి ప్రాణత్యాగం చేసిన మహనీయుల సేవలను, వారి త్యాగగాథలను విద్యార్థులు తెలుసుకోవాలని సూచించారు. దేశభక్తి, క్రమశిక్షణ మరియు బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ దీనా సుజాత జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి మాట్లాడుతూ, విద్యార్థులు స్వాతంత్ర సమరయోధుల జీవిత చరిత్రలను, వారి పోరాట గాథలను చదివి స్ఫూర్తి పొందాలని తెలిపారు. దేశం పట్ల అంకితభావంతో రేపటి ఆదర్శ పౌరులుగా ఎదగాలని కోరారు. ఈ వేడుకల్లో విద్యార్థి, విద్యార్థినీలు తమ ప్రతిభను ప్రదర్శిస్తూ నృత్య ప్రదర్శనలు, లెజిమ్స్, డంబెల్స్ వ్యాయామాలు, కోలాటం, పిరమిడ్స్ ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినీలు, స్థానిక నాయకులు, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొని స్వాతంత్ర దినోత్సవ వేడుకలను విజయవంతం చేశారు.

## ఈఎమ్‌టీ రాకేష్‌కు ప్రతిభా పురస్కారం



మనప్రజాప్రతినిధి//నల్లగొండ:అత్యుత్తమ సేవలకు ప్రశంసా పత్రం.. మంత్రి కోమటిరెడ్డి, కలెక్టర్ చేతుల మీదుగా అందజేత నల్లగొండ, ఆగస్టు 15: విధుల పట్ల అంకితభావంతో పనిచేస్తూ అత్యవసర వైద్య సేవల్లో విశేష ప్రతిభ కనబరిచిన సాగర్ కమలా నెహ్రూ ఏరియా హాస్పిటల్ 108 విభాగం ఈఎమ్‌టీ రాకేష్‌కు ప్రతిభా ప్రశంసా పురస్కారం లభించింది. నల్లగొండ జిల్లా కేంద్రంలోని పరేడ్ గ్రౌండ్‌లో శుక్రవారం నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం వివిధ శాఖలు, విభాగాల్లో ఉత్తమ సేవలు అందించిన సిబ్బందికి ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా 108 అత్యవసర వైద్య సేవల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఈఎమ్‌టీ రాకేష్‌ను మంత్రి కోమటిరెడ్డి, కలెక్టర్ చంద్రశేఖర్ అభినందించి ప్రతిభా ప్రశంసా పురస్కారాన్ని అందజేశారు. అత్యవసర సమయాల్లో ప్రజలకు వేగంగా వైద్య సేవలు అందించడంలో రాకేష్ చూపిన అంకితభావం, సేవా నిబద్ధతను అధికారులు ప్రశంసించారు. ఆయనకు పురస్కారం దక్కడంపై ఆస్పత్రి వర్గాలు, అధికారులు, నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

## స్వాతంత్ర్య స్ఫూర్తితో దేశాభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి



నల్గొండ, ఆగష్టు 15 (ప్రజాప్రతినిధి):అభివృద్ధి, సంక్షేమ పథకాల ఫలాలను ప్రజలకు మరింత చేరువ చేసి, జిల్లా అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. 80వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా శనివారం నల్గొండ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ బి.చంద్రశేఖర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ, ఎందరో మహనీయుల త్యాగాలు, పోరాటాల ఫలితంగానే దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిందన్నారు. స్వాతంత్ర్య ఉద్యమ స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని దేశాభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని సూచించారు. భారతదేశం ప్రస్తుతం వివిధ రంగాల్లో వేగంగా అభివృద్ధి చెందుతోందని కలెక్టర్ తెలిపారు. దేశంలో యువత అధికంగా ఉండటం ఒక గొప్ప అవకాశమని, యువశక్తిని సద్వినియోగం చేసుకుంటే దేశం మరింత అభివృద్ధి సాధించగలదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రజలను అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వాములను చేస్తూ ప్రభుత్వ పథకాలను మరింత చేరువ చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. జిల్లా సమగ్ర అభివృద్ధికి అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు సమష్టిగా కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జే.శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ పీ.ఎం కరణ్ రెడ్డి, శిక్షణ సహాయ కలెక్టర్ శ్రీకాంత్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి దశరథ్, కలెక్టరేట్ ఏవో మోతీలాల్‌తో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గొల్లపల్లిలో మహిళ మృతి

## 'హావిష్మన్ ఫస్ట్ ఎయిడ్ సెంటర్' సీజ్




మనప్రజాప్రతినిధి/రాజన్న సిరిసిల్ల ఆగష్టు, 15:గొల్లపల్లి గ్రామంలో ఒక మహిళ మృతి చెందిన ఘటనపై జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు దర్యాప్తు చేపట్టారు. జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ ఏంజెలా ఆల్ఫ్రెడ్ స్థలాన్ని సందర్శించి వివరాలు సేకరించిన అనంతరం, హావిష్మన్ ఫస్ట్ ఎయిడ్ సెంటర్'ను సీజ్ చేశారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి ఉన్నతాధికారులకు నివేదిక ఇస్తామని, నిబంధనల ప్రకారం బాధ్యులపై చర్యలు ఉంటాయని డి ఎం హెచ్ ఓ తెలిపారు. ప్రజలు అనధికారిక కేంద్రాలను ఆశ్రయించకుండా అర్హత కలిగిన వైద్యుల వద్దే చికిత్స పొందాలని సూచించారు. ఈ తనిఖీల్లో పిహెచ్సి వైద్యాధికారి డాక్టర్ సారియా, డిప్యూటీ మాస్ మీడియా అధికారి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



నేరేడుచర్ల :(మన ప్రజాప్రతినిధి దినపత్రిక ) నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని మున్సిపల్ కార్యాలయం మరియు అన్ని ప్రభుత్వ కార్యాలయాల నందు జాతీయ జెండాను ఎగురవేయడం జరిగింది. అలాగే పీఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నేరేడుచర్ల నందు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది ఉదయం నుండే పురపాలిక వీధుల్లో విద్యార్థులతో "తిరంగ ర్యాలీ" నిర్వహించడం జరిగింది నేరేడుచర్ల పురపాలిక చైర్మన్ కొనతం వెంకట రెడ్డి, వైస్ చైర్మన్ నూకల సందీప్ రెడ్డి కమిషనర్ నాగరాజు మరియు కౌన్సిలర్లు ర్యాలీలో పాల్గొని విద్యార్థుల్లో దేశభక్తి పెంపొందేలా చైతన్యపరిచారు అనంతరం పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు బట్టు మధు పతాకావిష్కరణ గావించారు అనంతరం సభా సమావేశంలో ముఖ్య అతిథులు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు చివరిగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి విద్యార్థులు స్వతంత్ర భారత సైనిక స్ఫూర్తి చాటుతూ పిరమిడ్,లోటస్ ఆకృతుల ప్రదర్శనలు ఆహుతులను ఎంతో ఆకట్టుకున్నాయి,విద్యార్థులలో చదువుతోపాటు,విలువలు పెంపొందించే నాటికల ప్రదర్శన, నటన హాజరైన తల్లిదండ్రులతో పాటు అందరినీ కదిలించాయి చివరగా ప్రతి సంవత్సరం అందిస్తున్నట్లుగానే తరగతుల్లో మెరిట్ సాధించిన విద్యార్థులకు విశ్రాంత ప్రధానోపాధ్యాయులు పోరెడ్డి శ్రీరామ్ రెడ్డి రూ 10,000/లు నగదు ప్రోత్సాహకాలను క్రీడల బహుమతులను మాజీ సర్పంచ్ కొనతం సత్యనారాయణ రెడ్డిరూ 10000/లు వెచ్చించి అందించారు.కార్యక్రమంలో కౌన్సిలర్ ఇంజమూరి శ్రీకాంత్, లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి సరికొప్పుల నాగేశ్వరరావు సభ్యులు గుండా సత్యనారాయణ చిత్రం విశ్వనాథ్ కొప్పు లక్ష్మీనారాయణ బాల వెంకటేశ్వర్లు పుర ప్రముఖులు యువకులు ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు

# గుర్తుతెలియుని వాహనం ఢీకొని మహిళ మృతి



మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట చేగుంట, ఆగస్టు 15:చేగుంట పోలీస్ స్టేషన్ పరిధిలోని మాసాయిపేట గ్రామ శివారులో లే-బై రోడ్డుపై గుర్తుతెలియని వాహనం ఢీకొని మహిళ మృతి చెందిన సంఘటన మాసాయిపేట లో చోటుచేసుకుంది, చేగుంట ఎస్ ఐ చైతన్య కుమార్ రెడ్డి ప్రకారం మసాయిపేట్ మండల పరిదిలోని పులిగుట్ట తండాకు చెందిన మాలోతు మన్ని (40) అనుమానాస్పద స్థితిలో గుర్తుతెలియని వాహనం ఢీకొని ప్రాణాలు కోల్పోయిందని,పోలీస్ లు తెలిపారు,మృతురాలి భర్త మాలోతు వాసురాం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ తెలిపారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో... విద్యార్థులకు నగదు ప్రోత్సాహక బహుమతులు




నేరేడుచర్ల :మన ప్రజా ప్రతినిధి దినపత్రిక )లయన్స్ క్లబ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ నీరజ గారి అధ్యక్షతన స్వర్గీయ మాజీ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ ముడుంబై రామానుజచార్యులు జ్ఞాపకార్థం, వారి సతీమణి ఆర్థిక సహకారంతో ఇంటర్మీడియట్ పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ విద్యార్థులకు 25,000 రూపాయల నగదు ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను అభినందిస్తూ, ప్రతిభను ప్రోత్సహించడం ద్వారా వారు భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగడానికి ప్రోత్సాహం లభిస్తుందని లయన్స్ క్లబ్ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రధాన కార్యదర్శి సరికొప్పుల నాగేశ్వరరావు,కోఆర్డినేటర్ లయన్ విశ్వనాథం, ఉపాధ్యక్షులు బాల వెంకటేశ్వర్లు, మామిళ్ల శ్రీనివాస్ రెడ్డి ప్రభుత్వ కళాశాల అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రెస్ క్లబ్ లో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ సంబరాలు



మనప్రజాప్రతినిధి/ వేములవాడ ఆగష్టు,15:ఎందరో మహనీయుల త్యాగాలు, అమరవీరుల ప్రాణత్యాగాల ఫలితంగా సాధించుకున్న స్వాతంత్ర్యాన్ని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం టీయూడబ్ల్యూజే హెచ్143 వేములవాడ ప్రెస్ క్లబ్ లో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ గీతాన్ని విద్యార్థినీలు ఆలపించగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కొలిపాక నరసయ్య మూడు రంగుల జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు,జిల్లా అధ్యక్షుడు లాయక్ పాషా, నరసయ్య లు మాట్లాడుతూ.. స్వాతంత్ర్య సమరంలో దేశం కోసం కుల, మత,వర్ణ తేడాలు లేకుండా తమ ప్రాణాలను సైతం పణంగా పెట్టిన మహనీయుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని పిలుపునిచ్చారు.అమరవీరుల ఆశయ సాధన కోసం దేశ సార్వభౌమాధికారాన్ని కాపాడుతూ, సమగ్ర అభివృద్ధి, సంక్షేమం, స్వేచ్ఛ, సమానత్వంతో కూడిన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆకాంక్షించారు. యువతకు మెరుగైన అవకాశాలు కల్పిస్తూ భారతదేశాన్ని ప్రపంచంలోనే అగ్రగామి దేశంగా నిలిపేందుకు ప్రతి పౌరుడు తన వంతు బాధ్యతను నిర్వర్తించాలని సూచించారు.స్వాతంత్ర్య సంగ్రామంలో దేశం కోసం పోరాడి ప్రాణత్యాగం చేసిన ప్రతి ఒక్క అమరవీరుడికి తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ ల సంఘం పక్షాన ఘన నివాళులర్పించారు. దేశ ప్రగతిలో జర్నలిస్టులు కూడా బాధ్యతాయుత పాత్ర పోషిస్తూ ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించేందుకు కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ కార్యవర్గం, సభ్యులు జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

# రాంసాగర్ గ్రామంలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు!



మన ప్రజా ప్రతినిధి దినపత్రిక,కొమురవెల్లి, జనగామ నియోజకవర్గం:జనగామ నియోజకవర్గం కొమురవెల్లి మండలం, రాంసాగర్ గ్రామంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ అక్కెనపల్లి రాజ్యలక్ష్మి మల్లారెడ్డి,జాతీయ జెండాను ఆవిష్కరించి జెండా వందనం చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్‌తో పాటు ఉప సర్పంచ్,వార్డు సభ్యులు,గ్రామపంచాయతీ సిబ్బంది,పాఠశాల సిబ్బంది,విద్యార్థులు, అంగన్వాడీ టీచర్,గ్రామ పెద్దలు,యువకులు, నాయకులు,మహిళలు,గ్రామ ప్రజలు,పెద్ద సంఖ్యలో పాల్గొని స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.పాఠశాల విద్యార్థులు దేశభక్తి గీతాలు,సాంస్కృతిక కార్యక్రమాలతో ఆకట్టుకున్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ అక్కెనపల్లి రాజ్యలక్ష్మి మల్లారెడ్డి,మాట్లాడుతూ,ఎందరో మహనీయుల త్యాగాలు,పోరాటాల ఫలితంగానే మనకు స్వాతంత్ర్యం లభించిందని అన్నారు.స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా ప్రజాప్రతినిధులు,అధికారులు పనిచేయాలన్నారు.

# కొమురవెల్లి మండల కేంద్రంలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



మన ప్రజా ప్రతినిధి దినపత్రిక,కొమురవెల్లి, జనగామ నియోజకవర్గం:జనగామ నియోజక వర్గం. కొమురవెల్లి మండల కేంద్రంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కొమురవెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహాదేవుని శ్రీనివాస్, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మహాదేవుని శ్రీనివాస్, మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను సైతం త్యాగం చేసిన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు.వారి త్యాగాల ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛా వాయువులు పీలుస్తున్నామని తెలిపారు.దేశ ఐక్యత,సమగ్రతను కాపాడుతూ ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతమైన పౌరులుగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.మహాత్మా గాంధీ, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ తదితర మహనీయుల ఆశయాలను ఆదర్శంగా తీసుకొని సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని కోరారు.తెలంగాణ రాష్ట్రంలో ప్రజా సంక్షేమం,అభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల ఫలాలు అందేలా కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు కృషి చేయాలని మహాదేవుని శ్రీనివాస్,అన్నారు. పేదలు,రైతులు,మహిళలు,యువత,కార్మికులు,తదితర వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ప్రజల జీవితాల్లో మరింత మెరుగుదల తీసుకురావాలని ఆకాంక్షించారు.ప్రజల సంక్షేమం అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,ఐక్యంగా పనిచేస్తూ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని శ్రీనివాస్, పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో లింగంపల్లి శ్రీనివాస్,లింగంపల్లి కనకరాజు,స్వాములపల్లి రమేష్,బొచ్చు ఎల్లయ్య,సార్ల లింగం,బత్తిని నర్సింహులు,పబ్బోజు రాములు చారి,ఏర్పుల రాజు,ఉప్పల వంశీ,దొడ్ల విష్ణుమూర్తి,మేడికుంట శ్రీనివాస్,గొదల నవీన్,దువ్వల శ్రీనివాస్,సార్ల కోల్ బాయ్ కనకయ్య,వడ్డూరి రవి,ఈగ కనకరాజు,ఏదుల గణేష్,కానుగుల బాబు,లింగంపల్లి సురేష్, లింగంపల్లి బాల్ నర్సయ్య,సోషల్ మీడియా చింతల రమేష్,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ :మేడ్చల్ జిల్లా కీసర సర్కిల్ జవహర్ నగర్ చెన్నాపురం పరిధిలోని పనికిరి తోట లో స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా జి.నాగులు ముదిరాజ్ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించి మహనీయుల ఫోటోలకు పూల మాలలు వేసి ఘనంగా 80 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా బస్తీ వ్యవస్థాపకులు నాగులు ముదిరాజ్ మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుల ప్రాణ త్యాగాలను స్మరించుకుంటూ దేశ అభివృద్ధి సమగ్ర ప్రగతి కోసం ప్రతి ఒక్కరు బాధ్యతతో ముందుకు సాగాలని ఎందరో మహానుభావుల పోరాటాల ప్రాణ త్యాగాల వల్లనే స్వతంత్ర దినోత్సవం వచ్చింది అని ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జి.నాగులు ముదిరాజ్,తాటికొండ శ్రీరాములు,రమేష్,ఉమర్,చందుముదిరాజ్ ,నవనీత్,కోటి,కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# పుస్తే మట్టెలను అంద చేసిన యువ నాయకులు సంద్రుగు శ్రీకాంత్



మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట ఆగస్ట్ 15,: చేగుంట మండలంలోని మక్కారజీపేట గ్రామనికి చెందిన చెన్నబోయిన మొగులయ్య కుమార్తె నిఖిత వివాహమున కుదుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు చేగుంట కాంగ్రెస్ పార్టి యువ నాయకులు సంద్రుగు శ్రీకాంత్ పూస్తే మెట్టలు అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ , గ్రామ అధ్యక్షులు కొండల్ రెడ్డి , వైస్ ప్రెసిడెంట్ రాజా రామ్, కార్యదర్శి నాగిరెడ్డి , వడియారం సర్పంచ్ అక్కనగరి సాయికుమార్ , మక్కారజీపేట నాయకులు ఎండీ జానీత్, సి హెచ్ స్వామి, రంగా కృష్ణం శివరాజ్ , కర్ణ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయ వాచ్‌మెన్ మబ్బు ఎల్లయ్య మృతి

మనప్రజాప్రతినిధిదినపత్రిక,జనగామనియోజకవర్గం:జనగామనియోజకవర్గం.జనగామ మండలం,యశ్వంతపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయ వాచ్‌మెన్ మబ్బు ఎల్లయ్య గుండెపోటుతో మృతి చెందారు.విషయం తెలుసుకున్న జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి,శనివారం యశ్వంతపూర్ గ్రామానికి వెళ్లారు.ఈ సందర్భం గా మబ్బు ఎల్లయ్య కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే, పరామర్శించి వారిని ఓదార్చారు.ఎల్లయ్య మృతి పట్ల ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.అనంతరం కుటుంబానికి అండగా ఉంటానని ఎమ్మెల్యే,భరోసా ఇచ్చారు.



# సిరిసిల్ల ప్రెస్ క్లబ్‌లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



మనప్రజాప్రతినిధి/రాజన్న సిరిసిల్ల ఆగష్టు,15:సిరిసిల్ల ప్రెస్ క్లబ్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శుక్రవారం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఆకుల జయంత్ కుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జెండాకు వందనం సమర్పించారు. అనంతరం కార్యక్రమానికి హాజరైన జర్నలిస్టులందరూ కలిసి జాతీయ గీతాన్ని ఆలపించి తమ దేశభక్తిని చాటుకున్నారు.మహనీయుల త్యాగాలు చిరస్మరణీయంఆకుల జయంత్ కుమార్జెండా ఆవిష్కరణ అనంతరం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఆకుల జయంత్ కుమార్ మాట్లాడుతూ... ఎందరో మహనీయుల పోరాటాలు, ప్రాణ త్యాగాల ఫలితంగానే మనకు స్వాతంత్ర్యం లభించిందని, వారి త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని పిలుపునిచ్చారు. పరాయి పాలన నుంచి విముక్తి మాత్రమే కాకుండా, సమాజంలో ప్రతి ఒక్కరికీ సమాన అవకాశాలు, న్యాయం, స్వేచ్ఛ, గౌరవం లభించినప్పుడే నిజమైన స్వాతంత్ర్యం సిద్ధించినట్లని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో మీడియా పాత్ర అత్యంత కీలకమైనదని అన్నారు. ప్రజల సమస్యలను వెలుగులోకి తేవడం, ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించడం, తప్పులను ప్రశ్నించడం వంటి బాధ్యతలను జర్నలిస్టులు నిష్పక్షపాతంగా నిర్వహించాలని సూచించారు.విద్య, విజ్ఞానం, సాంకేతికతతో పాటు దేశభక్తి, మానవతా విలువలను పెంపొందించుకుంటూ యువత దేశ అభివృద్ధికి దిశానిర్దేశం చేసే శక్తిగా ఎదగాలని ఆకాంక్షించారు. సిరిసిల్ల ప్రాంత అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం కోసం స్థానిక మీడియా నిరంతరం కృషి చేయాలని అధికారుల దృష్టికి సమస్యలను తీసుకెళ్లడంలో ముందుండాలని పిలుపునిచ్చారు.కులం, మతం, ప్రాంతం అనే భేదాలు మరచి భారతీయులుగా ఐక్యంగా ముందుకు సాగుతూ స్వాతంత్ర్య సమరయోధుల కలలను సాకారం చేయాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ప్రతినిధులు ఉపాధ్యక్షులు బొడ్డు పరుశరాములు, సహాయ కార్యదర్శి కంకణాల శ్రీనివాస్.సీనియర్ జర్నలిస్టులు & సభ్యులు: కరుణాల భద్రాచలం, తడుక విశ్వనాథం, టీవీ నారాయణ, రాపల్లి సంతోష్, ఊరడి మల్లికార్జున్, కాంబోజి ముత్యం, కాయితి బాలు, సిద్దుల మురళి, చింతకింది శ్యామ్, మేడి కిషన్, పరకాల ప్రవీణ్, ఇరుకుల్ల ప్రవీణ్, అతీకం రఘు, ప్రయాకర్ రావు వేణు, జంగిలి రాజు, చౌటపెల్లి వెంకటేశం, ముంద్రాయి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.వివిధ మీడియా సంస్థల ప్రతినిధులు, సిబ్బంది హాజరై జాతీయ జెండాకు సెల్యూట్ చేసి, ఒకరికొకరు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

# జనగామ గడ్డ..ఉద్యమాల పురిటిగడ్డ..!



మన ప్రజా ప్రతినిధి దినపత్రిక,జనగామ నియోజకవర్గం: జనగామ నియోజకవర్గం.జనగామ జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి,హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. భారతదేశ స్వాతంత్ర్యం,తెలంగాణ సాయుధ పోరాటం,మలిదశ తెలంగాణ ఉద్యమం,జనగామ ప్రాంత చరిత్ర,కేసీఆర్ నాయకత్వంలో జరిగిన అభివృద్ధి తదితర అంశాలను ప్రస్తావించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 1947లో భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ తెలంగాణ ప్రాంతానికి అదే సమయంలో స్వాతంత్ర్యం రాలేదు.అప్పట్లో తెలంగాణ నిజాం పరిపాలనలో ఉండేది. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా తెలంగాణ ప్రజలు సాయుధ పోరాటం చేశారు.ఈ పోరాటంలో సుమారు నాలుగు వేల మంది అమరులయ్యారని పేర్కొన్నారు.ప్రజల్లో ప్రశ్నించే తత్వాన్ని, ఎదిరించే ధైర్యాన్ని నింపిన పోరాట యోధుల్లో దొడ్డి కొమురయ్య,చాకలి ఐలమ్మ వంటి మహనీయులు ఉన్నారని గుర్తుచేశారు.తెలంగాణ సాయుధ పోరాటానికి జనగామ ప్రాంతం కీలక కేంద్రంగా నిలిచింది. అనేక మంది అమరులు,ఉద్యమకారులు,త్యాగధనులకు జన్మనిచ్చిన గడ్డ జనగామ అని పేర్కొన్నారు.తెలంగాణ సాయుధ పోరాటం, తదనంతర ఉద్యమాలు,మలిదశ తెలంగాణ ఉద్యమం వరకు జనగామ ప్రాంతం నిరంతరం చైతన్యవంతంగా కొనసాగింది.ప్రశ్నించే తత్వం,ఎదిరించే ధైర్యం ఈ ప్రాంత ప్రజల ప్రత్యేకత అని అన్నారు.1956లో తెలంగాణ ప్రాంతాన్ని ఆంధ్రప్రదేశ్‌లో విలీనం చేసిన అనంతరం జరిగిన పరిణామాలపై కూడా తెలంగాణ ప్రజలు నిరంతరం ప్రశ్నిస్తూ వచ్చారు.తొలి తరం ఉద్యమకారులైన దొడ్డి కొమురయ్య,చాకలి ఐలమ్మల తర్వాత రెండో తరం మేధావులుగా కాళోజీ నారాయణరావు,ప్రొఫెసర్ జయశంకర్ వంటి ఉమ్మడి వరంగల్ జిల్లా బిడ్డలు తెలంగాణ ఉద్య మానికి బలమైన పునాదులు వేశారని చెప్పారు.2001 నుంచి కేసీఆర్ నాయకత్వంలో సాగిన మలిదశ తెలంగాణ ఉద్యమం ఫలితంగానే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధ్యమైంది.వేలాది మంది ఉద్యమకారుల త్యాగాలు,లక్షలాది మంది ప్రజల పోరాటం,అనేక వర్గాల భాగస్వామ్యంతో తెలంగాణ ఉద్యమం ముందుకు సాగింది.హింసకు తావులేకుండా గాంధేయ మార్గంలో సుదీర్ఘకాలం పోరాడి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడంలో కేసీఆర్ కీలక పాత్ర పోషించారని కొనియాడారు.తెలంగాణ రాష్ట్ర సాధన అనంతరం తొమ్మిదిన్నరేళ్ల పాటు కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమ రంగాల్లో ముందుకు సాగింది.ముఖ్యంగా సాగునీటి రంగంలో అనేక ప్రాజెక్టులు,రిజర్వాయర్లు,కాలువలు,ఎత్తిపోతల పథకాలు,నిర్మించడంతో జనగామ ప్రాంతానికి కూడా సాగునీరు అందుబాటులోకి వచ్చింది.కేసీఆర్ హయాంలో సాగునీటి ప్రాజెక్టులను రీడిజైన్ చేసి సమ్మక్క సాగర్ వంటి ప్రాజెక్టులను నిర్మించడంతో పాటు రామప్ప నుంచి ఉనికిచెర్ల వరకు కాలువల నిర్మాణం, భారీ మోటార్ల ఏర్పాటు వంటి పనులు చేపట్టినట్లు తెలిపారు. గండిరామవరం,లక్నూర్, తపాస్‌పల్లి,చీటకోడూరు,బచ్చన్నపేట,తదితర ప్రాంతాల్లోని చెరువులకు నీరు చేరడానికి అప్పటి ప్రభుత్వం చేపట్టిన సాగునీటి అభివృద్ధి పనులే కారణమని అన్నారు.2004 నుంచి 2014 వరకు పరిమిత స్థాయిలో సాగునీరు అందించగా,2014 నుంచి 2023 వరకు కేసీఆర్ ప్రభుత్వ హయాంలో లక్షల ఎకరాలకు అదనంగా సాగునీరు అందేలా ప్రాజెక్టులు చేపట్టామని పల్లా పేర్కొన్నారు.దేవాదుల ప్రాజెక్టును రీడిజైన్ చేసి సమ్మక్క సాగర్ నిర్మాణం,కాలువలు, రిజర్వాయర్లు,పంపింగ్ వ్యవస్థల అభివృద్ధికి భారీగా నిధులు వెచ్చించామని తెలిపారు.నష్కల్,నవాబ్‌పేట,అశ్వరావుపల్లి,ధర్మసాగర్,ఘన్‌పూర్ తదితర,రిజర్వాయర్ల నిర్మాణం,అభివృద్ధి పనులు చేపట్టినట్లు వివరించారు.ప్రస్తుత ప్రభుత్వం గతంలో నిర్మించిన రిజర్వాయర్లు,కాలువలు,పంపింగ్ వ్యవస్థలను సమర్థంగా వినియోగించి రైతులకు నీరు అందించడంలో విఫలమవుతోందని ఎమ్మెల్యే విమర్శించారు.అనేక మోటార్లు సక్రమంగా పనిచేయడం లేదు. సాగునీటి సమ స్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం

# మంత్రి కలెక్టర్ చేతులమీదుగా ఉత్తమ అవార్డు అందుకున్న పెద్ద శంకరంపేట ఎస్సై ప్రవీణ్ రెడ్డి



మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక అల్లాదుర్గ్ మండల్ ప్రతినిధి ఆగస్టు 15/: స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని జిల్లా కేంద్రమైన మెదక్ లో నిర్వహించిన వేడుకల్లో ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్జ్ మంత్రి వివేక్ వెంకటస్వామి. జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్ చేతుల మీదుగా ఉత్తమ అవార్డు. ప్రశంసా పత్రం ను పెద్ద శంకరంపేట ఎస్సై ప్రవీణ్ రెడ్డి అందుకున్నారు. శనివారం స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా మెదక్ లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయా విభాగాలకు సంబంధించి ఉత్తమ అవార్డులను మంత్రి కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. పోలీస్ డిపార్ట్ మెంట్ లో చేసిన సేవలు కు సంబంధించి పెద్ద శంకరంపేట ఎస్సై ప్రవీణ్ రెడ్డి అవార్డు. ప్రశంస పత్రం అందుకున్నారు.. పెద్ద శంకరంపేట కు సంబంధించిన పలువురు ఎస్సై ప్రవీణ్ రెడ్డిని అభినందించారు.

# చేర్యాల నకాశీ చిత్రకళకు గవర్నర్ ప్రశంసలు



మన ప్రజా ప్రతినిధి దినపత్రిక,చేర్యాల, జనగామ నియోజకవర్గం:జనగామ నియోజకవర్గం. తెలంగాణకు ప్రత్యేక గుర్తింపును తెచ్చిన చేర్యాల నకాశీ చిత్రకళను గవర్నర్ శ్రీ శివ ప్రతాప్ శుక్లా ప్రశంసించారు.శతాబ్దాల చరిత్ర కలిగిన ఈ జానపద కళా సంప్రదాయానికి చెందిన నకాశీ మాస్క్‌లు శనివారం సాయంత్రం లోక్‌భవన్‌లో నిర్వహించనున్న స్వాతంత్ర్య దినోత్సవ ఎట్ హోమ్ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి.ఎట్ హోమ్ కార్యక్రమం ఏర్పాట్లలో భాగంగా ఏర్పాటు చేసిన నకాశీ మాస్క్‌లను గవర్నర్ శ్రీ శివ ప్రతాప్ శుక్లా,గవర్నర్ సతీమణి శ్రీమతి జానకి శుక్లా ప్రత్యేకంగా పరిశీలించారు.నకాశీ కళలోని కళాత్మకత,ప్రత్యేకతలకు గవర్నర్ ముగ్ధులయ్యారు.ఈ సందర్భంగా ప్రముఖ నకాశీ కళాకారుడు దనాలకోట రాకేశ్‌ను గవర్నర్ అభినందించారు.నకాశీ కళలోని ప్రత్యేకతలు,మాస్క్‌ల తయారీ విధానం,వాటి వెనుక ఉన్న కళా సంప్రదాయాల గురించి దనాలకోట రాకేశ్ గవర్నర్ దంపతులకు వివరించారు.తన తండ్రి,ప్రముఖ నకాశీ కళాకారుడు దనాలకోట వైకుంఠం నుంచి ఈ కళను నేర్చుకున్నట్లు రాకేశ్ తెలిపారు.చేర్యాల నకాశీ చిత్రకళకు దేశవ్యాప్తంగా గుర్తింపు తీసుకురావడంలో తన తండ్రి దనాలకోట వైకుంఠం విశేష కృషి చేశారని రాకేశ్ వివరించారు.2024లో ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ తన 'మన్ కీ బాత్' కార్యక్రమంలో చేర్యాలకు చెందిన దనాలకోట వైకుంఠం ప్రతిభను,దశాబ్దాలుగా నకాశీ కళను పరిరక్షిస్తున్న తీరును ప్రత్యేకంగా ప్రశంసించారని తెలిపారు.శతాబ్దాల చరిత్ర కలిగిన ఈ జానపద కళ గొప్పతనాన్ని దేశ ప్రజలకు పరిచయం చేయడంలో 'మన్ కీ బాత్' ద్వారా ప్రత్యేక గుర్తింపు లభించిందని పేర్కొన్నారు.కాగా,లోక్‌భవన్ దర్బార్ హాల్ లో తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాలకు ప్రతిబింబంగా బతుకమ్మ,రామాయణం,కృష్ణలీలలు,గ్రామీణ మహిళల జీవన దృశ్యాలు,వినాయక జననం తదితర ఇతివృత్తాలతో రూపొందించిన నకాశీ చిత్రాలు అధికారులు ఏర్పాటు చేశారు.చేర్యాల నకాశీ చిత్రకళ తెలంగాణ జానపద కళా సంపదలో ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉందని గవర్నర్ పేర్కొన్నారు.ఇలాంటి సంప్రదాయ కళలను ప్రోత్సహించడం,కళాకారులను అభినందించడం,ఈ కళా సంపదను భావితరాలకు అందించడం అవసరమని ఆయన అన్నారు.కార్యక్రమంలో గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం.దాన కిషోర్,సంయుక్త కార్యదర్శి శ్రీ శశికిరణాచారి,తదితరులు పాల్గొన్నారు

# అల్మాస్పూర్ గ్రామంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



మనప్రజాప్రతినిధి/అక్బర్ పేట భూంపల్లి:అక్బర్ పేట భూంపల్లి మండలంలోని అల్మాస్పూర్ గ్రామంలో ప్రాథమిక పాఠశాల హెడమాస్టర్ సుప్రియశ్రీ.పాఠశాల పిల్లలకు ఆటలు, పాటలు పడించారు ఆడించారు.పిల్లలు ముందు ముందు ఆటలలో, పాటలలో ముందుండాలి అని ఉపసర్పంచ్ కుమారుడు గుజ్జుల అబిలాష్ కుమార్ తన సొంతకార్చుతో స్కూల్ పిల్లలకు బహుమతులు అందజేశారు.స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో జాతీయ జెండాను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఆవిష్కరించారు.ఆల్మస్ పూర్ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆగస్టు 15, 2026నఆల్మస్ పూర్ గ్రామపంచాయతీ లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జాతీయ జెండాను గ్రామపంచాయతీ కార్యాలయం ముందట ఎగురవేసి జాతీయ జెండాకు వందనం చేశారు. అనంతరం దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకుంటూ వారికి ఘన నివాళులు అర్పించారు.సర్పంచ్ మీరపురం పద్మమల్లేశం మాట్లాడుతూ... దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. యువత



దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషించాలని, విద్య, పరిశుభ్రత, ప్రజా సంక్షేమం వంటి అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కీర్తన,ఉపసర్పంచ్ గుజ్జుల చంద్రం, బండారి దుర్గవ్వ, పోచమైన పద్మ, వంగ నర్సింహారెడ్డి, బండారి కనకయ్య, మండల నర్సిములు, ఆశవర్కర్ జి ఇందిర, అంగన్వాడీ టీచర్ వెంకటమ్మ, ఆయా, భాగ్య, కనకవ్వ, పరిశుద్ధ కార్మికులు యం శ్రీనివాస్, ఆర్ జయరాములు.గ్రమములోని ప్రజలు, యువత, మహిళలు, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు మరియు అధికారులు పాల్గొని స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

# ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు...



మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక. మహబూబ్ నగర్ జిల్లా :కోయిలకొండ మండలం లోని వివిధ గ్రామాల్లో ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు80వ స్వతంత్రవ దినోత్సవాల వేడుకలలో భాగంగా కోయిలకొండ మండలంలోని అన్ని గ్రామాలలో వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రమైన కోయిలకొండలో ప్రభుత్వ కార్యాలయాలలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రాజా గణేష్, ఎంపీడీవో ధనంజయ గౌడ్, ఎస్సై నాగరాజు, సర్పంచ్ సుజాత ఆనంద్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పిట్ల శేఖర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వై.విద్యాసాగర్ గౌడ్, బి.ఆర్.ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కృష్ణయ్య, కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు రవి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు విక్రంతేజ గౌడ్, ఉప సర్పంచ్ తిరుపతయ్య గౌడ్, అశోక్, గౌస్, వెంకట్ నారాయణ, జగన్ గౌడ్, బాలరాజు గౌడ్, గద్దె గూడెం నవీన్, రామస్వామి. మనోజ్ కుమార్, రాజు, రవి, మైబు, అబ్ చావుస్, నరేష్, రహిమాన్, తదితరులు పాల్గొన్నారు.మండలంలో ఉన్న రామన్నపల్లి తండాలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు మినరల్ వాటర్ ఏర్పాటు చేయాలని పదివేల రూపాయలను సర్పంచ్ వాసు రాథోడ్ అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించాలని మినరల్ వాటర్ కోసం ఆర్థిక సాయం అందించాలని తెలిపారు. అదేవిధంగా విద్యార్థులు ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలను శ్రద్ధగా వినాలని సూచించారు. విద్యార్థులు బాగా చదువుకుంటేనే భవిష్యత్తులో బంగారు భవిష్యత్తు ఉంటుందని సర్పంచ్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, గిరిజన యువకులు తదితరులు పాల్గొన్నారు. ఎంపీడీవో ధనంజయ గౌడ్ కు ఉత్తమ సేవ అవార్డు.కోయిలకొండ మండల ఎంపీడీవో ధనంజయ గౌడ్ ఉత్తమ సేవ అవార్డు రావడం జరిగిందని ఆయన తెలిపారు. జిల్లా కేంద్రంలోని జడ్పీ మైదానంలో స్వతంత్ర దినోత్సవం వేడుకలో భాగంగా మండలంలో విధులు నిర్వహిస్తున్న ఉత్తమ సేవ అవార్డు కు ఎంపిక కావడం జరిగింది అని తెలిపారు. జిల్లా కలెక్టర్ కుష్బూ గుప్త . మంత్రి జూపల్లి కృష్ణారావు చేతులమీదుగా అవార్డు అందుకోవడం అభినందనీయంగా ఉందని అని తెలిపారు. మండల ప్రజలకు సేవలు చేసేందుకు కృషి చేస్తానన్నారు.అలాగే కొత్లాబాద్ గ్రామంలో పంచాయతీ కార్యాలయం దగ్గర సర్పంచ్ రాజు జెండాను ఎగిరవేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు మరియు యువకులు పాల్గొనారు.

# ఉత్తమ విద్యార్థులకు మెమెంటోలు బహుకరణ




మన ప్రజా ప్రతినిధి దినపత్రిక,చేర్యాల, జనగామ నియోజకవర్గం:జనగామ నియోజక వర్గం. స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా పరిషత్ హై స్కూల్ ముస్త్యాల లో 2025-26 సంవత్సరంలో పదవ తరగతి లో క్లాస్ ఫస్ట్, సెకండ్ థర్డ్ అత్యధిక మార్కులు సాధించిన వాన రాసి.సాయి తేజ 533,గందె.నందిని 516,పోలోజు.నందకిషోర్ 504 మార్కులు, సాధించిన వీరికి స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా కామ్రేడ్ కొంగరి నారాయణ స్మారక విజ్ఞాన సేవా సంఘం ఆధ్వర్యంలో మెమొంటోలను బహుకరించడం జరిగింది. మరియు పాఠశాలలో వివిధ తరగతుల్లో చదువుతున్న పేద విద్యార్థులకు దుస్తువులను ప్రధానం చేయడం జరిగింది.ఈ సందర్భంగా కొంగరి వెంకట మావో మాట్లాడుతూ ముస్త్యాల ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు క్రమశిక్షణతో ముస్త్యాల పాఠశాలకు పేరు తెచ్చే విధంగా బాగా చదవాలని భవిష్యత్తులో అత్యుత్తమ మార్కులు సంపాదించి ముస్త్యాల స్కూలు పేరును తమకు పాఠాలు బోధించే ఉపాధ్యాయుల పేరును నిలబెట్టాలని క్రమశిక్షణతో చదివి భవిష్యత్తులో ఉన్నత చదువులు చదివి మంచి స్థితికి ఎదగాలని పాఠశాల పేరును కన్నవారి పేరును ఉపాధ్యాయుల పేరును నిలిపే విధంగా విద్యార్థులు క్రమశిక్షణను అలవర్చుకోవాలన్నారు.ఎందరో మహనీయులు పోరాడి సాధించిన స్వాతంత్ర ఫలాలు అట్టడుగు వర్గాల దేశ ప్రజలకు అందడం లేదని దేశ సంపదను నాడు బ్రిటిష్ వారు కొల్లగొట్టిన తీరులా నేడు కార్పొరే ట్ యజమానులు దేశాన్ని దోచుకుంటున్నారని కార్పొరేటీకరణ,ప్రైవేటీకరణ ను నిలిపివేసి ప్రభుత్వ రంగాన్ని అభివృద్ధి చేసే విధంగా ప్రభుత్వాలు శ్రద్ధ చూపాలని దీనిపై నేడు యువత ముందుకు రావాలని దేశంలో హరిస్తున్న మానవ హక్కులను,ప్రజాస్వామ్య హక్కులను,దేశ సార్వభౌమత్వాన్ని,సామాజిక న్యాయం కాపాడుకొనుటకై సామ్రాజ్యవాదానికి అడ్డుకట్ట వేయాలని నేడు విద్యా,వైద్యము,ఉపాధి,ప్రజలందరికీ అందుబాటులో ఉండాలని ప్రైవేటు వ్యవస్థ దూరమై ప్రభుత్వ రంగం బలపడాలని ఇందుకు మేధావులు,ప్రగతిశీల వాదులు,యువకులు ఐక్యం కావాలని పిలుపునివ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో కామ్రేడ్ కొంగర నారాయణ స్మారక విజ్ఞాన సేవా సంఘం సభ్యులు రేపాక కుమార్,ఎండి ఎజాస్,గూండ్ర రవీందర్,కొంగరి చంద్రమౌజుందార్,చింత కింది డానియల్,పాఠశాల ఉపాధ్యాయులు,గ్రామ సర్పంచ్ మిన్నాలపురం రజిత వరేష్,ఉప సర్పంచ్ బైకన కమలాకర్,మాజీ సర్పంచ్ పెడుతల ఎల్లారెడ్డి,గ్రామ పంచాయతీ కార్యదర్శి నరేష్,తదితరులు పాల్గొన్నారు.



# పోలీసు కార్యాలయం నందు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక సూర్యాపేట జిల్లా:సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయంత్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి అందరికీ శుభాకాంక్షలు తెలిపిన ఎస్పి నరసింహ ఐపిఎస్.స్వాతంత్ర్య దినోత్సవం వేడుక సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయం నందు జాతీయ జెండా ఎగురవేసిన సూర్యాపేట జిల్లా ఎస్పి నరసింహ ఐపిఎస్ . పోలీస్ సిబ్బందికి, జిల్లా ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపినారు. సిబ్బందికి మిఠాయిలు పంచారు. ఈనాటి స్వేచ్ఛా స్వాతంత్ర్యం ఎందరో మహానుభావుల త్యాగాఫలమి అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల ఆదర్శం తో వారు చూపిన శాంతియుత మార్గంలో, వారి అడుగుజాడల్లో పౌరులు నడుచుకోవాలి అన్నారు. నేర రహిత సమాజ స్థాపన, శాంతియుత సమాజ నిర్మాణంలో అందరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. శాంతిభద్రతల రక్షణలో ఎల్లప్పుడూ పోలీసు శాఖ కృషి చేస్తుంది అన్నారు. శాస్త్ర సాంకేతిక కోణంలో కేసులు దర్యాప్తు చేస్తున్నాము, నేర నియంత్రణ లో రాత్రింబవళ్ళు పోలీసులు కృషి చేస్తుంది అన్నారు. ప్రజలకు, బాధితులకు వేగవంతంగా పోలీసు సేవలు అందిస్తున్నాం అన్నారు, సమయం ఏదైనా ఆపదలో డయల్ 112 ద్వారా పోలీసు సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# జనగామలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



మన ప్రజా ప్రతినిధి దినపత్రిక,జనగామ నియోజక వర్గం:జనగామ నియోజకవర్గం.జనగామ పురపాలక సంఘం కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం సమర్పించారు.కార్యక్రమంలో జనగామ మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి కడకంచి బాలమణి శ్రీనివాస్,మున్సిపల్ కమిషనర్, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, అధికారులు,సిబ్బంది,పారిశుద్ధ్య కార్మికులు,పాల్గొన్నారు.వర్షాకాలంలోనూ ప్రజలకు నిరంతరం పారిశుద్ధ్య సేవలు అందిస్తున్న కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని వారికి రెయిన్‌కోట్లు పంపిణీ చేశారు.వర్షాన్ని సైతం లెక్కచేయకుండా విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ్య కార్మికుల సేవలు అభినందనీయమని పేర్కొన్నారు.వారి ఆరోగ్యం,భద్రతకు జనగామ పురపాలక సంఘం ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. ప్రజారోగ్యం,పట్టణ పరిశుభ్రత కోసం వారు చేస్తున్న సేవలను కొనియాడారు.

# "రేపరేపలాడిన మువ్వన్నెల జెండా దేశభక్తి నినాదాలతో మార్మోగిన వెల్దుర్తి"



మన ప్రజా ప్రతినిధి నర్సాపూర్ 15:80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా వెల్దుర్తి మండల వీ=ూ విజయలక్ష్మి జాతీయ జెండా ఎగురవేశారు."హర్ ఘర్ తిరంగా" కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటిపై, ప్రభుత్వ కార్యాలయాలపై, పాఠశాలలపై మువ్వన్నెల జాతీయ జెండా గర్వంగా రేపరేపలాడింది. చిన్నారుల నుండి పెద్దల వరకు అందరూ చేతిలో జెండా పట్టుకుని "భారత్ మాతా కీ జై" నినాదాలతో దేశభక్తిని చాటారు.ప్రధాన కూడలిలో జరిగిన జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరై జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా దేశం కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరులకు నివాళులు అర్పించారు.పాఠశాల విద్యార్థులు దేశభక్తి గీతాలు, నృత్యాలతో కార్యక్రమానికి మరింత శోభ తెచ్చారు. వీధులన్నీ కాషాయం, తెలుపు, ఆకుపచ్చ రంగులతో కళకళలాడాయి.దేశ సమగ్రతను, సార్వభౌమత్వాన్ని కాపాడటమే మన లక్ష్యమని, ప్రతి ఒక్కరూ జాతీయ జెండాను గౌరవించాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు.

# మల్కాజ్గిరి బాలాజీ హై స్కూల్ లో ఘనంగా 80వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు



మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్:జిహెచ్ఎంసి మల్కాజ్గిరి సర్కిల్ పరిధిలోని బాలాజీ హైస్కూల్లో ప్రధాన ఉపాధ్యాయురాలు శ్రీమతి కె.వి మృణాళిని ఆధ్వర్యంలో ఘనంగా 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహనీయుల ఫోటోలకు పూలమాలలు వేసి జాతీయ జెండాను ఆవిష్కరించి స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశ అభివృద్ధి సమగ్ర ప్రగతి కోసం ప్రతి ఒక్కరు బాధ్యత తో ముందుకు సాగాలని తెలియజేశారు.దేశ స్వాతంత్రం కోసం ఎందరో మహనీయులు చేసిన త్యాగాలు పోరాటాలు నేటి త్యాగానిస్ఫూర్తిదాయకమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి విద్యతోపాటు ఎందరో మహనీయుల త్యాగాలను గుర్తు చేసుకోవాల్సిన అవసరం మనపై ఉందని తెలియజేశారు. ఎందరో మహనీయుల త్యాగాల ప్రతిఫలంగా వచ్చిందే ఈ స్వతంత్ర దినోత్సవం అని తెలిపారు.ఈ సందర్భంగా విద్యార్థులు బాలాజీ హై స్కూల్ నుండి మల్కాజ్గిరి చౌరస్తా వరకు భారీ ర్యాలీగా బయలుదేరి మహనీయుల త్యాగాలను గుర్తు చేస్తూ నినాదాలతో భారత్ మాతాకీ జై అనే నినాదాలతో బయలుదేరారు మల్కాజ్గిరి చౌరస్తాలో వివిధ నాట్య ప్రదర్శనలతో స్వాతంత్ర సమరయోధుల వేషధారణతో రంగురంగుల హరివిల్లు తో నాట్య ప్రదర్శనాలు చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులకు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన ప్రధాన ఉపాధ్యాయులు.ఈ కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ టి.డి శ్రీనివాసన్,ప్రధాన ఉపాధ్యాయురాలు కె వి మృణాళిని,జనరల్ సెక్రటరీ టిడి స్వప్న,కరస్పాండెంట్ సందీప్, విద్యార్థులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.







# "వెల్దుర్తిలోనే తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు చేయాలి – మంత్రి వివేక్ వెంకటస్వామికి వినతిపత్రం



మన ప్రజా ప్రతినిధి దినపత్రిక నర్సాపూర్ 15: వెల్దుర్తి మండలానికి మంజూరైన తెలంగాణ పబ్లిక్ స్కూల్ ను పక్క గ్రామానికి తరలించే ప్రయత్నాలను వ్యతిరేకిస్తూ గ్రామ ప్రజలు, యువత మంత్రి శ్రీ వివేక్ వెంకటస్వామి గారికి వినతిపత్రం అందజేశారు.భూమి వసతులు లేవన్న సాకుతో స్కూల్ ను తరలించడం సరికాదని, మండల కేంద్రమైన వెల్దుర్తిలోనే ఏర్పాటు చేయాలని వినతిపత్రంలో కోరారు. వెల్దుర్తి మండలంలోని అన్ని గ్రామాల విద్యార్థులకు ఇక్కడే అనుకూలంగా ఉంటుందని తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ "పేద విద్యార్థుల ఉన్నత విద్య కోసం మంజూరైన పబ్లిక్ స్కూల్ ను తరలించడం వల్ల చాలా మంది చదువుకు దూరమవుతారు. మంత్రి గారు జోక్యం చేసుకొని స్కూల్ ను వెల్దుర్తిలోనే ఏర్పాటు చేయాలని కోరుతున్నాం" అని అన్నారు.మంత్రి వివేక్ వెంకటస్వామి సానుకూలంగా స్పందించి ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, యువజన సంఘాల నాయకులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.